# ప్రయాణం గుంతల్లో..! ప్రాణాలు గుప్పిట్లో..!!



16లో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 12, సెప్టెంబర్, 2022 — 16 పేజీలు



# ప్రతి మొక్కకూ లెక్కచెప్పాలి

2 లో..

- పామాయిల్ మొక్కలు నాటిన 36 మాసాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలి
- ఫ్యాక్టరీ జోన్ ఎలాట్‌మెంట్ అగ్రిమెంట్‌లో కఠిన నిబంధనలు
- భూపాలపల్లి జిల్లాలో మొత్తం 19వేల 900 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగుకు ఖరారు

ప్రభాతవార్త ప్రతినిధి-భూపాలపల్లి

తెలంగాణా వ్యాప్తంగా మొత్తం 25 జిల్లాల్లో పామాయిల్ సాగుని విస్తరించేందుకు కెసిఆర్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఏరియా ఎక్స్‌పాన్షన్ కోసం ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలను కూడా ఆహ్వానించింది. ఆయిల్‌ఫెడ్‌తో పాటు గోద్రెజ్ ఆగ్రోలిమిటెడ్, రుచిసోయా ఇండస్ట్రీస్ లిమిటెడ్, పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్, నవభారత్, 3ఎఫ్ ఆయిల్‌పాం లిమిటెడ్, మ్యాట్రిక్స్ సెక్యూరిటీ అండ్ సర్వయిలెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( శ్రీ శ్రీనివాసా పామాయిల్ మిల్స్ కన్సార్టియం), ప్రియూనిక్, తిరుమల ఆయిల్స్, రామ్‌చరణ్ ఆయిల్స్, కెఎన్ బయోసైన్సెస్, ఛిద్రూపీ ఫైనాన్షియర్స్, విశ్వఆగ్రోటెక్, జిఎంఆర్ కాటన్స్, ఇలా 20 ప్రైవేటు కంపెనీలు.., ప్రభుత్వం నిర్వహించిన పోటీలో పాల్గొని తమ తమ ఏరియాలను(25జిల్లాల్లో) సాధించుకున్నాయి. ప్రభుత్వ ఉత్వర్వు నెంబర్: (రాష్ట్ర ఉద్యానవన శాఖ) జిఓఎంఎస్ నెంబర్: 60 తేది: 16.12.2022 ద్వారా ఈ ఎంపికలు జరిగాయి. మొత్తం 8 రిఫరెన్స్‌లతో కూడిన ఈ ఆదేశంలో 25 జిల్లాల్లో 3లక్షల29వేల665 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా పామాయిల్ సాగు, అదే క్రమంలో గానుగ మిల్లుల (ప్రాసెసింగ్ యూనిట్లు) స్థాపన బాధ్యత కూడా ఆయా కంపెనీలదేనని జిఓ 60 ప్రక్రియలో చాలా స్పష్టంగా చెప్పారు.

# వన్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి





16లో...

ప్రారంభోత్సవంలో సందడి చేసిన టాలీవుడ్ తార కాజల్ అగర్వాల్



పోచమ్మమైదానం, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల అభిరుచికి అనుగుణంగా మెట్రోపాలిసిటీ నగరాలకు దీటుగా వస్త్ర ప్రపంచంలో నూతన ఒరవడులకు శ్రీకారం చుడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కొత్త కొత్త వెరైటీలతో నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హన్మకొండ పాత పెట్రోల్ పంప్ వద్ద

# క్రషర్ గ్యాంగ్‌స్టర్స్ ఆగడాలకు అడ్డేలేదా...?

16లో...





# ప్రతి మొక్కకూ లెక్క చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈక్రమంలోనే భూపాలపల్లి జిల్లాకు కూడా ఆయిల్‌పాం ఎక్స్‌పాన్షన్ ఏరియా ఎలాట్ అయింది.

**ప్రతీ మొక్కకూ లెక్క చెప్పాలి :**

భూపాలపల్లి జిల్లాలో మొత్తం 19వేల 900 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగుని ఖరారు చేశారు. కాగా ఎవరైతే తమ ప్రాంతాలను సాధించుకున్నారో.., ఆయా కంపెనీలు విధిగా శాస్త్రీయతకు అనుగుణంగా నర్సరీలను ఏర్పాటుచేసి పామాయల్ మొక్కలు పెంచాలి. ఈసాగుకు అన్నిరకాలుగా అనుకూలంగా ఉన్న నేలలను ముందుగానే గుర్తించినందున, సదరు రైతులను ఈ నూతన సాగువైపు ఆకర్షించేలా చర్యలు చేపట్టి, తోటలను ఇతోధికంగా విస్తరించాలి. ఈ ప్రక్రియలో ఉద్యానవనశాఖ వారిదే ప్రధాన భూమిక. ప్రైవేటు కంపెనీల యజమానులకు ఈ విభాగం అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సాంకేతికంగా సాయపడాలి. రైతులకు నర్సరీలనుంచి మొక్కలు సక్రమంగా అందేలా చూడటం, వారితో దగ్గరుండి నాటించడం, డ్రిప్ పరికరాల అమరికలో తోడ్పడటం, లేత దశలో సహజంగా సంక్రమించే వ్యాధుల నివారణకు సలహాలు ఇవ్వడం, ఇదంతా ఆయా ప్రాంతాల్లోని హార్టికల్చర్ అధికారులే నిర్వహించాల్సి ఉన్నది. మొక్కలు నాటిన తరువాత 36 నెల్లు గడిచాక..,పామాయిల్ దిగుబడులు అందుతాయి కాబట్టి, ఆ ఉత్పత్తులు ప్రారంభం అయ్యేనాటికి ప్రైవేటు కంపెనీవారు విధిగా గానుగ మిల్లు ( ప్రాసెసింగ్ యూనిట్) స్థాపించాలి. ఇందుకు అవసరమయ్యే సకల లైసెన్స్‌లు, నీటివనరుల వినియోగం, పర్యావరణ కాలుష్య నియంత్రణ అనుమతులు, విద్యుత్, మున్సిపాలిటీలు లేదా గ్రామ పంచాయతీల అనుమతులు ఇవన్నీ కూడా ఆయా కంపెనీలే సమకూర్చుకోవాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఏవిధమైన సాయమూ చేయదు. అంతే కాదు ప్రభుత్వ పరంగా అందే సమస్త సాయంతో పెంచే ఆయిల్‌పాం నర్సరీల్లోని మొక్కలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఏవిధంగానూ దుర్వినియోగం కాకూడదని, ప్రతీ మొక్కకూ నిర్వాహకులే లెక్క చెప్పాలని కూడా ప్రభుత్వం కఠిన నిబంధనలు విధించింది. ఒక ప్రాంతానికి చెందిన కేటాయింపులనుంచి ఏ మెటీరియల్ కూడా మరో ప్రాంతానికి సంబంధిత ప్రభుత్వ విభాగాల అనుమతులు లేకుండా రవాణా చేయకూడదు. రాష్ట్ర సరిహద్దులు అసలే దాటించరాదు. ఇలా ఎక్కడ ఏ దుర్వినియోగం జరిగినట్లు ధృవపడినా సంబంధిత ఉద్యానవనశాఖ వారే బాధ్యతవహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో భూపాలపల్లి కేటాయింపుల్లో ఏదేని సక్రమంకానిది జరిగితే..,అసలిక్కడ తోటలే పూర్తిస్థాయిలో నాటనప్పుడు భవిష్యత్తులో " ప్రాసెసింగ్ యూనిట్లు మాత్రం " ఎందుకు పెడతారు ? ఈ బృహత్తర కార్యంలో ప్రభుత్వానికీ-ప్రైవేటు కంపెనీలకు మధ్యన ఒడంబడిక పగడ్బందీగా జరిగిన నేపథ్యంలో ఆ జిఓ 60 లోని అంశాలు ఒకవేళ సఫలం కానప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందా లేదా అనేది భవిష్యత్తులో తేలుతుంది. కొసమెరుపేమంటే..,భూపాలపల్లి అనుమానాలపై జెడి హార్టికల్చర్ నేతృత్వంలో సాగిన విచారణాంశాలేమిటో ప్రజలకు వెల్లడిస్తే..,ఈ సంశయాలకు తెరపడుతుంది. దీనికి సంబంధించి ప్రభాతవార్త ఎప్పటికప్పుడు తాజా అంశాలతో వార్తలు వెల్లడిస్తుంది.

## వన్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల అభిరుచికి అనుగుణంగా మెట్రోపాలిసిటీ నగరాలకు దీటుగా వస్త్ర ప్రపంచంలో నూతన ఒరవడులకు శ్రీకారం చుడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కొత్త కొత్త వెరైటీలతో నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హన్మకొండ పాత పెట్రోల్ పంప్ వద్ద నలభైవేల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన వన్ షాపింగ్‌మాల్‌ను ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈప్రారంభోత్సవంలో భాగంగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో అభిమానులతో సందడి చేశారు. తెలంగాణలోని గ్రేటర్ వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రైసిటీ లోనే అతిపెద్ద వన్‌షాపింగ్ మాల్ అని వస్త్ర పరిశ్రమలో అపారమైన అనుభవం కలిగి ఉండడంతో పాటు నాణ్యమైన వస్త్రాలను అత్యంత సరసమైన ధరలకు అందించడం ద్వారా కస్టమర్ల ఆదరాభిమానాలను పొందుతున్నామని షాపింగ్ మాల్స్ అధినేత వన్ షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమ:శివాయ తెలిపారు. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ గతంలో గ్రేటర్ వరంగల్‌లో కాసం షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిందేనని మరళ ఈ రోజు హన్మకొండలో వన్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ముఖ్యంగా వన్ షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమ:శివాయ తెలిపారు. ఈసందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ గతంలో గ్రేటర్ వరంగల్‌లో



కాసం షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమ: శివాయకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా టాలీవుడ్ తార కాజల్‌ను చూసేందుకు అభిమానులు అక్కడకు తండోపతండాలు వచ్చారు. వారిని ఆపేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను మరల్చారు. ఈ ప్రారంభోత్సవక ఆర్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేర్ గుండు సుధారాణి, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వొడితెల లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మురుగన్ యాడ్స్ అధినేత రవీంద్రనాథ్, కార్పోరేటర్లు చెన్నం మధు, గందె కల్పన నవీన్, ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, దిడ్డి కుమారస్వామి, పలువురు కార్పోరేటర్లు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రముఖులు, జిల్లా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

నవరాత్రుల పూజలు అందుకొని మండపాల్లో కొలువై ఉన్న గణనాధుడు శోభాయ మానంగా ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ ఒడిలో చేరాడు. దుమ్ముగూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాధుని ఆదివారం శోభాయమానంగా ఊరేగించి, డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల మంగళహా రతులు, పూజల నడుమ దుమ్ముగూడెం గోదావరి వద్ద గణనాధుని నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా చేశారు. ప్రతి సంవత్సరం దుమ్ముగూడెం గ్రామంలో గ్రమ యువత ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను నిర్వహిస్తూ ఉంటారు. అలాగే ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గణనాధుని ఊరేగింపు కార్యక్రమం అనంతరం సమీప గోదావరి నదిలో నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో కూడా వినాయక నిమజ్జన కార్యక్రమాలు అత్యంత కన్నుల పండుగగా జరిగాయి. చుటుపక్కల గ్రామాలకు చెందిన వినాయక మండపాల నుండి విఘ్నేశ్వర స్వామి ఊరేగింపుగా పర్ణశాల గ్రామానికి తీసుకొని వచ్చి గోదావరిలో నిమజ్జనం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుమ్ముగూడెం మండల తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, సీఐ దోమల రమేష్ అన్ని చర్యలను చేసట్టారు.





## కిన్నెరసానిలో మూడు గేట్లు ఎత్తివేత

**పాల్వంచ, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**

కిన్నెరసాని ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరదనీరు రావడంతో అధికారులు ఆదివారం కూడా రెండు గేట్లు 17 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ముందుగా రెండు గేట్లు ఎత్తి ఇన్‌ఫ్లో ఎక్కువ కావడంతో మూడో గేటు కూడా ఎత్తారు. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

## గంగమ్మతల్లికి ఘనంగా బోనాలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఆదివారం మహిళలు గంగమ్మతల్లికి బోనాలు సమర్పించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఈ ఏడాది పంటలకు వర్షాలు సరిగా పడక గత 25 రోజులుగా ఎండలు కాయడంతో గ్రామంలో ఉన్న గంగమ్మ తల్లికి ముడుపులు కట్టామని, ముడుపులు కట్టిన మూడు రోజుల్లోనే రైతులకు కోట్ల రూపాయలు విలువ చేసే వర్షాలు పడటంతో మొక్కులు తీర్చుకునేందుకు గ్రామ ప్రజలు వినాయక చవితి సందర్భంగా వాయిదా పడటంతోశనివారం నిమజ్జనం చేసి పూర్తి కావడంతో ఆదివారం బోనాలు సమర్పించినట్లు చెప్పారు. గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించి గ్రామంలోని ముత్యాలమ్మ, వివిధ దేవుళ్లకు బోనాలు సమర్పించారు.

## గణనాధులకు ఘనంగా వీడ్కోలు

**పాల్వంచ, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



పాల్వంచలో వీహెచ్‌పీ, గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో వేదిక ఏర్పాటు చేసి గణనాధులకు ఘనంగా వీడ్కోలు పలికారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలకు పూలమాలలు వేసి భద్రాచలంకు తరలించారు. పూలమాలలు, కొబ్బరికాయలు సమర్పించి వీడ్కోలు చెప్పారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పసుమర్తి రాము, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిలుకూరి నాగేశ్వరరావులు గణపతి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ, కత్తి శ్రీను, రంగా కిరణ్, వందనపు శ్రీధర్, దారా రమేష్, గడిదేశి వెంకటేశ్వర్లు, చింతలచెర్వు శ్రీనివాసరావు, వింజమూరి మురళి, భీమాల్‌జైన్ కుమార్ తదితరులు పాల్గొన్నారరు.



## దశ దిశ మార్చేది విద్యార్థి దశ

### - రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



దశ దిశ మార్చేది విద్యార్థి దశని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని స్థానిక సాంఘిక, సంక్షేమ పాఠశాల, కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత పౌరులుగా భవిష్యత్ సమాజంలో ప్రధాన భూమిక పోషించేటువంటి విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసు వారు నిర్వర్తించే విధులు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం వలన వారు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో వారు ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా ఇంటి దగ్గర వారి కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నియమాల గురించి వివరించి ఖచ్చితంగా పాటించేలా సూచిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన సందేహాలపై అధికారులు సమాధానాలు తెలిపారు.

## మరణించిన వీఆర్‌ఏల ఆత్మశాంతి కోసం మౌనం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



గత నెల 25 నుండి వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మె నేటితో 49 రోజులు పూర్తయినా కూడా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేరతాయో లేదోనని తీవ్ర మనోవేధనకు గురై ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 29 మంది వీఆర్‌ఏలు మరణించడం జరిగిందని వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నామని వీఆర్‌ఏ జేఏసి ఛైర్మన్ భైరుమల్ల తిరుపతి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్ మేల్కోని తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఛైర్మన్ పంజాల జనార్ధన్, కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, సమన్వయ కర్తలు ఆడిచర్ల తిరుపతి, భోగం విష్ణువర్ధన్, మీనుగు సదానందం, భాషబోయిన రాజకొమురయ్య, పెనుకుల రాజమల్లు, కర్నె రమేష్, చింత కొమురయ్య, మాదాసు రమ, ధార కౌసల్య, చర్లపల్లి కవిత, గూడెపు కవిత, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, పర్లపల్లి కనకయ్యలు పాల్గొన్నారు.

## వివేకానందుని విగ్రహానికి పాలాభిషేకం

చందుర్తి, ప్రభాతవార్త :



చికాగో ప్రసంగానికి ఆదివారంతో 128 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. 1893 సెప్టెంబర్ 11న స్వామి వివేకానంద అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వసర్వమత మహాసభలకు హాజరై భారతదేశ గొప్పతనాన్ని సనాతన ధర్మం యొక్క ఔన్నత్యాన్ని భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విలువలను, విశిష్టతను ప్రపంచ దేశాలకు తెలియజేయడం జరిగిందన్నారు. భారతదేశ కీర్తి, ప్రతిష్టలను విశ్వవ్యాప్తి చేసి ప్రసంగించి నేటితో 128వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వివేకానందుని చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాటి సుధాకర్, లోకోజు సతీష్, మూడపెల్లి ముకేష్, చెన్నమనేని జగన్‌రావు, గాండ్ల లచ్చయ్య, వంశీ, శివతేజలు పాల్గొన్నారు.

## ఇండోర్ క్రీడలు ప్రారంభోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధి యైటింక్లయిన్‌కాలనీలోని స్థానిక సిఇఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2022-23కు గాను ఇండోర్ క్రీడలైన షటిల్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ ఆటల పోటీలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఈ ఇండోర్ క్రీడల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడలను క్రీడా స్పూర్తితో నిర్వహించుకోవాలని జిఎం మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారుల తరుపున జిఎంను టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణాధికారి రాజారెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్, కో ఆర్డినేటర్ రవి, క్లబ్ సెక్రటరీ హమీద్, క్రీడాకారులున్నారు.

## రాం రాజయ్యకు బహుజన టీచర్స్ ఫెడరేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు

### - బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కమ్ము రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

గత కొంతకాలం నుండి హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతం నుండి రాం



రాజయ్య అనే ఉపాధ్యాయుడు బహుజన ఉపాధ్యాయ సంఘం పేరును వాడుకుంటూ ఆర్‌టిఐ యాక్ట్‌ల పేరుతో ప్రజలను, ప్రజా ప్రతినిధులను అధికారులను, బ్లాక్ మెయిల్ చేస్తూ విచ్చల విడిగా అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నడని, అతనికి బహుజన టీచర్స్ ఫెడరేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బహుజన టీచర్స్ ఫెడరేషన్ సంఘం పేరు వాడుకొని రాంరాజయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇష్టారాజ్యంగా అధికారులను వేధిస్తూ ఒక సైకోల ప్రవర్తిస్తున్నడని వారు అన్నారు. తనకు మా సంఘంలో ఎలాంటి పదవి లేదని, పదవి లేకుండా బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిని అని మా సంఘం పేరు వాడుకుంటూ ఉన్నత అధికారులకు ఫోన్‌లు చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నడని, తనకి మానసిక పరిస్థితి బాగా లేకపోవడం మూలంగా అలా ఉన్నడని కొంత మంది మిత్రులు చెప్పడం మూలంగా ఇన్ని రోజులు అలా ప్రవర్తిస్తున్న ఎన్ని రోజులుగా మౌనంగా ఉన్నామన్నారు. మేము ఇలా మౌనంగా ఉండటం వల్ల రోజు రోజుకి మార్పు కాదు కాదా...? హద్దు అదుపు లేకుండా అతని ప్రవర్తన మితి మించిపోతుందని రాజ్యాంగ బద్ధంగా ఏ వ్యక్తికైన సంఘం పెట్టుకునే హక్కు ఉందని, తనకి సంఘం కావాలి అనుకుంటూ తనకు నచ్చిన సంఘం పేరు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎలాంటి కార్యక్రమాలు చేసుకున్న మాకు అభ్యంతరం లేదని అన్నారు.కనుక ఇక నుండి రాం రాజయ్య అనే వ్యక్తి బహుజన టీచర్స్ ఫెడరేషన్ పేరు వాడుకోవడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్ అన్నారు. ఇకనైనా మా సంఘం పేరుతో ఎలాంటి పనులు చేసిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గుడిచెరువులో మునిగి వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ రాజన్న ఆలయ గుడి చెరువులో మునిగి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ నెల 10వ తేదీ శనివారం నాడు సాయంత్రం 6.30నిమిషాల ప్రాంతంలో వినాయక నిమజ్జనం పూర్తయిన అనంతరం మద్యం మత్తులో వేములవాడలోని శివపార్వతిపురంకు చెందిన జనగామ నాగరాజు(22) అనే వ్యక్తి ఇనుప కడ్డీల కొరకై వినాయక నిమజ్జన ప్రదేశంలో నీటిలోకి దిగి మునిగిపోగా ఆదివారం ఉదయం అతని మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## వర్షానికి కూలిపోయిన ఇల్లు

రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన మంజుల యాదమ్మకు చెందిన ఇల్లు శనివారం కూలిపోయింది. ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఇల్లు కూలిపోవడంతో ఉండడానికి నిల్వనీడ లేదని బాదితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు స్పందించి తనకు ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరింది.

## ఇంటిపై నుండి జారి పడి వ్యక్తి మృతి

రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



ఇంటి స్లాబ్‌పై నుండి జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన చిర్ర ఎల్లయ్య అనే వ్యక్తి ఇంటి స్లాప్‌పై నిల్వ ఉన్న వర్షపు నీరు తొలగించేందుకు వెళ్లి ప్రమాధవశాత్తు జారి పడి అక్కడికక్కడే మృతిచెందారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రేగొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



అప్పుల బాధతో రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రేగొండ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన దేశిని శ్రీనివాస్(50) అనే రైతు గత రెండేండ్లుగా పంటలు పండకపోవడంతో అప్పుల పాలయ్యాడు. ఈఏడాది కూడా తనుకున్న రెండెకరాల భూమిలో పత్తి, మిర్చి పంట సాగు చేసుకున్నాడు. అధిక వర్షాలు కురుస్తుండడంతో ఈఏడాది కూడా పంట పండుతుందో లేదోననే దిగాలుతో, అప్పులు ఎలా తీర్చేదని మనస్థాపానికి గురై శ్రీనివాస్ ఆదివారం తన ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య తరంగిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీనివాస్‌కు భార్య తరంగిణీతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా చిన్న కుమార్తె డిగ్రీ చదువుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మగుడికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం మండల కనక లక్ష్మి వెంకటస్వామి దంపతులు 10,116 రూపాయల నగదును ఆలయ కమిటి నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు పెరుమండ్ల రాజాగౌడ్, ఉపాధ్యాక్షులు బొడిగే రాజేశంగౌడ్, రేణుక ఎల్లమ్మ దేవాలయం అద్యక్షులు పెరుమాండ్ల కనుకయ్యగౌడ్, ఉపాధ్యాక్షులు బీసవేణి రాజశేఖర్ గౌడ్, బొడిగే లస్మగౌడ్, బిసవేణి ఓదేలు, పికిలిక రామూర్తి గౌడ్, బీసవేణి పర్శరాములు గౌడ్, పెరుమండ్ల సత్యంగౌడ్, బీసవేణి రాజేశంగౌడ్, బొడిగే రాజశేఖర్ గౌడ్, పెరుమండ్ల తిరుపతిగౌడ్, మండల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# వదలని ముసురు

## మూడు రోజులుగా కప్పేసిన ముసురు

-ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
-చెరువులు కుంట్లోకి చేరిన నీరు
-ముసురుతో చిత్తడిగా మారిన రోడ్లు
-ఇబ్బందులు పడిన ప్రజలు

పరకాల- ప్రభాతవార్త

ముసురు వర్షం వదలడం లేదు... మూడు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. వరుస ముసురుతో జనం ఇక్కట్లకు గురువున్నారు. శుక్రవారం మొదలైన వర్షం ఆదివారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. నిరంతరం కురుస్తున్న వర్షానికి పట్టణ ప్రజలు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులతో వర్షాన్ని ఎంజాయ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వర్షంతో తడుస్తూ ఆనందంగా పనులు కొనసాగించారు. పరకాల పట్టణంలో రోడ్లన్నీ జలయమయం కాగా రోడ్లపై నీరు నిలిచి వాహన దారుల తిప్పలు అన్ని ఇన్ని కావు. మురికి కాలవలు పొంగి పొర్లి మురుగు నీటి రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీటితో పాటు మురుగు నీరు చేరగా కాలనీవాసులు అధికారులు, ప్రజా ప్రతినిధులకు





మొరపెట్టుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మట్టి రోడ్లు చిత్తడిగా మారాయి. పలు గ్రామాల్లో చెరువులు కుంటల్లోకి వరద నీరు చేరింది. డివిజన్‌లోని చలివాగు కటాక్షపూర్ వాగు పోర్లిపోతుండగా చెరువులు అలుగు పోస్తోంది. పరకాల డివిజన్‌లోని చెరువులు కుంటలు నిండు కుండలా ఆరాయి. పలు చోట్ల అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. కొన్ని మండలాల్లో శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం భారీ వర్షాలతో లోతట్లు ప్రాంతాల ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈదురు గాలులకు చెట్లు విరిగాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గ్రామాల్లో వర్షం కురవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

### వణికిస్తోన్న పురాతన భవనాలు...

గత నలబై ఎనిమిది గంటలుగా కురుస్తోన్న భారీ వర్షాలకు పరకాల తడిసి ముద్దయింది. ఎటు చూసిన వర్షాపు నీటితో చిత్తడిగా మారింది. కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని పలు రోడ్లు జలమయం కావడమే కాకుండా రోజుల తరబడి నీటిలో నానడం వల్ల పురాతన భవనాల్లో ఏ ప్రమాధం ముంచుకొస్తుందో అనే భయం నెలకొంది. కాలం చెల్లిన ఈ భవనాల్లో నివాసం ఉండకూడదని, ప్రమాధభరితంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పట్టణంలోని పలు పురాతన భవణాలకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే పురపాలక సంఘం ఇప్పటికే కొన్నింటికి కూల్చివేసింది. ఇంకా చాలా వరకు కూల్చి వేయకపోవడం వల్ల ఆయా భవనాల్లో నివాసాలు కొనసాగుతున్నాయి. ఈ తరహా పూరాతన పెంకుటిళ్లు భవనాలు, గత రెండు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలకు నానిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాధం ముంచుకొస్తోందోనని వణికిస్తున్నాయి. అవసరమైన అప్రమత్త చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్రం

## బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఉద్యోగులకు జీతాలు, సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వలేక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత సీఎం కేసిఆర్‌దేనని బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వము ఏర్పాటు అయినప్పటి నుండి అనేక హామీలు ఇచ్చినప్పటికి ఏ ఒక్క హామి నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మహా సంగ్రామ యాత్రలో ప్రజలు ప్రత్యేకము వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి మోది సారథ్యములో దేశంలో ఎన్నో సంక్షేమ పతకాలు అమలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో బిజెపి పార్టీ పట్ల ఆకర్షితులై బండి సంజయ్ నాయకత్వంలో రాభోయే ఎన్నికలతో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి హుజురాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్ పర్యటన పార్టీ బలోపేతానికి, పార్టీ జెండా ఆవిష్కరణలకు కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులు అవస్థలకు గురై చనిపోవడం కూడా జరిగిందన్నారు. నాణ్యత లేని వస్తువులు, పాడైన కూరగాయలు తెచ్చిపెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. తమ పిల్లలు బాగా చదువకుంటారు. ప్రయోజకులు అవుతారు అని పంపిస్తున్న తల్లిదండ్రులు ఏ రోజు ఏ వార్త వినాల్సి వస్తుందో అని వాపోతున్నారు. భోజనంలో బొద్దింకలు, వానపాములు, రావడం పేద పిల్లలు మీద కేసిఆర్ ఉన్న శ్రద్ధకు నిదర్శనమన్నారు. నేడు హైదరాద్‌లో ప్రారంభము అయ్యే నాలుగో విడుత మహా సంగ్రామ యాత్రకు పరకాల నియోజకవర్గము నుండి అదిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు అవుతారని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో పాటు అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో కేసిఆర్ ప్రజలకు చేసిందేమిలేదని మండిపడ్డారు. మోడి పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో మంచి పతకాలు ప్రవేశపెట్టినప్పటికి కేసిఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. బిజెపి కార్యకర్తలపై దాడులకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో తెలంగాణ విమోచనం దినోత్సవం నిర్వహిస్తామని హామి ఇచ్చినా... 8 ఏళ్లుగా నిర్వ హించ లేదని, బిజెపి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, నడికూడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, ఇంచార్జి కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, జిల్లా చేనేత సెల్ కో కన్వీనర్ ధార్న నారాయణ దాసు, ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్, కోశాధికారి మంతెన సంతోషన, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, పట్టణ ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ బాలాజి, మురళి, దేవరాజు, సాయికుమార్, రంగు రాజేందర్ పాల్గొన్నారు.

# నేడు పరకాలలో ఈటల పర్యటన

పరకాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీమంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరకాల, నడికూడ మండలాల్లో పర్యటిస్తారని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా. పెసరు విజయచందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటణలో తెలిపారు. పరకాల మండలంలో మల్లక్కపేట గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేరికలు, ఉంటాయని తెలిపారు. అంతకు ముందు నడికూడ మండల కేంద్రంలోనూ కార్యక్రమాల్లో బైక్ ర్యాలీలో ఆయన పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని పరకాల, పరకాల, నడికూడ మండలాల్లో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, మండల పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన చైర్మన్

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన చైర్మన్

పరకాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి నీరు నిలవకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మమతనగర్, శ్రీనివాసకాలనీ ప్రాంతాలను పరిశీలించారు. కల్వర్టుల వద్ద చెత్తచెదారం పేరుకుపోయి వర్షపు నీరు రోడ్డుపై నిలిచిందని కౌన్సిల్, స్థానికులు దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే స్పందించిన చైర్మన్ ప్రొక్లైన్ సహాయంతో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తుండడంతో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు అధికార యంత్రాంతం పట్టణ



ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారని చైర్మన్ చెప్పారు. భారీ వర్షాలకు వరదల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బరోసా ఇచ్చారు. వర్షాల బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి

రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని కొలనుపల్లి గ్రామానికి చెందిన కడబోయిన సైదులుకు సీఎం సహాయం నుండి మంజూరైన చెక్కును ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుఆర్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ నాయకులు వంగాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు రాగన్నగూడెం సరికొండ నారాయణరెడ్డి, జయరాంతండా గ్రామానికి చెందిన లావుద్య మూన్యనాయక్, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గిలకత్తుల శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పొనుగోడు సంపత్‌రావు, అనారోగ్యంతో బాదపడుతుండగా విషయం తెలుసుకున్న మంత్రి ఆయన ఇంటికి వెళ్లి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో ఈకార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవాత్ నర్సింహానాయక్, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు నయీామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందురాము, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకమాసం

శాయంపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



మండలంలోని నూర్జహాన్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకమాసం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్‌వాడీ కార్యకర్త మోటె కవిత మాట్లాడుతూ మనం మనచుట్టూ సహజంగా దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు అదేవిధంగా మొలక విత్తనాలు గర్భిణీలు, బాలింతలు తీసుకోవడం మంచిదన్నారు. గోంగూర తోటకూర లాంటి ఆకుకూరలలో ఐరన్,విటమిన్ ఏ లాంటి పోషకాలు పుష్కలంగా దొరుకుతాయని ఇలా రకరకాల కూరగాయలలో దొరికే పోషకాల గురించి గర్భిణీ బాలింతలకు, గ్రామస్తులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పయ్యపల్లె సంజీవరావు, రఘుసాల సర్పంచ్ మాజీ బాయ్, జర్పుల ఉపసర్పంచ్ రాధమ్మ, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొనా న్నరు.

## పలుకుటుంబాలకు జీఎస్సార్ పరామర్శ

శాయంపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



మండలంలో మృతిచెందిన పలువురి కుటుంబాలకు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. శనివారం పెద్దకొడెపాక గ్రామంలో ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురై మృతిచెందిన చందారమ పార్థివదేహానికి పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే శాయంపేట మండలకేంద్రంలో ఇటీవల చనిపోయిన పసునూటి నర్స ఐయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిందం రవి, చింతల రవిపాల్, పత్తిశ్రీను, గాదెరవి, పసునూటి రమేష్, పెద్దకొడెపాక గ్రామ నాయకులు పల్లెబోయిన శ్రీనివాస్, పైండ్ల చంద్రమౌళి, కోగిలి సుకుమార్, కోగిల జగన్, మంద సదయ్య, రేణికుంట్ల సుమన్, పైండ్ల చంద్రమౌళి ఉన్నారు.

## ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 13న నిర్వహించే ' ఛలో అసెంబ్లీ ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వేణు, ఎస్ సంపత్‌లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ దసరా సెలవులలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, జీ.వో 317 బాధితులకు న్యాయం చేయాలని, సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, పాఠశాలలో సర్వీస్ పర్సన్ ను నియమించాలనే ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం నిర్వహించే ' ఛలో అసెంబ్లీ ' కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వేణు, ఎస్ సంపత్, ఉపాధ్యాయులు జె.వీరస్వామి, వెంకట్రాజం, సమ్మిరెడ్డి, మారుతి, మల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ అందజేసిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హన్మకొండ పట్టణంలోని 51వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రాధిక అనారోగ్యంతో పడుతూ ఆర్థికంగా చతికలబడిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అరవై వేల రూపాయలను మంజూరి చేయించి నేడు చెక్కులను రాధిక భర్తకు అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు పాల్గొన్నారు.

## జడ్పీచైర్‌పర్సన్ పరామర్శ

శాయంపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దకొడెపాక గ్రామానికిచెందిన చందారమ శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుతో మరణించగా ఆదివారం రమ భౌతికకాయాన్ని జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబానికి ఆర్థికసహాయం అందించారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన పసునూటి నర్సయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జడ్పీచైర్‌పర్సన్ వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - తహశీల్దార్ ఆర్.పద్మావతి - భారీ వర్షాల నేపథ్యంలో తహశీల్దార్

ముత్తారం, ప్రభాతవార్త.



భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముత్తారం మండలంలోని ప్రజలు, ప్రధానంగా మానేరు పరి వాహక ప్రాంత ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తహశీల్దార్ ఆర్.పద్మావతి ఒక ప్రకటనలో సూచించారు. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల క్రమంలో ఎల్ఎండి గేట్లు ఎత్తడంతో మానేరు నది ప్రవాహం పెరిగిందని తెలిపారు. దీంతో పరివాహక ప్రాంతాలైన మండలంలోని ఓడేడు, పారుపల్లి, అడవీ శ్రీరాంపూర్ ఖమ్మంపల్లి గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో పాత మట్టి గోడల ఇండ్లలో ప్రజలు నివాసం ఉండవద్దని, కూలే అవకాశమున్న వాటికి మరింత దూరంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంబాలకు ఎలక్ట్రికల్ షాక్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తాకొద్దని, రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలోనూ విద్యుత్ స్తంబాలు, మీటర్లు, స్టార్టర్లను తాకరాదని, వాగులు, కాలువలు వరద ప్రవాహంతో ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నం చేయవద్దని సూచించారు. అవసరమైతే తప్ప అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని చెప్పారు. తీవ్ర వర్షా ప్రభావం ఉన్నందున పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలని, నీటిలో ఆడేందుకు సరదాగా వెళ్లి ప్రమాదాల భారీన పడే అవకాశం ఉన్నందున పిల్లల అప్రమత్తంగా ఉండాలని, నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటల వద్దకు చూసేందుకు వెళ్లరాదని, అందులో ఆటలాడరాని సూచించారు.




## జేఇఇ అడ్వాన్స్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం

హన్మకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



జెఇఇ అడ్వాన్స్ 2022 ఎంట్రెన్స్ ఫలితల్లో జాతీయ స్థాయిలో ఒకటో ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేసినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్, డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమలు సంయుక్తంగా తెలియజేశారు. ఆదివారం విడుదల చేసిని జెఇఇ అడ్వాన్స్ ఎంట్రెన్స్ ఫలితాల్లో షైన్ జూనియర్ కాలేజి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జీఈ మేయిన్స్ అడ్వాన్స్, నీట్‌లలో అత్యుత్తమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందన్నారు. జాతీయ స్థాయిలో ఒకటో ర్యాంకు సాధించిన జి.విగ్నేష్(6131006), 40వ రా ్యంకు సాధించిన మడిపల్లి శ్రీతంగౌడ్(6131008), 225 ర్యాంకు సాధించిన బూర్ణ విష్ణుతేజా(6083257)ని అభినందించారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్‌యాదవ్, జూనియర్ కాలేజి డైరెక్టర్ రంగనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజుగౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడుకు తరలివెళ్లిన బీసీ సంఘం నాయకులు

హన్మకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మునుగోడులో జరుగుతున్న బీసీల ఆత్మీయ సమ్మేళన సభకు హన్మకొండ నుండి వెళుతున్న వాహనాలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికృష్ణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడలో జనాభాలో 65శాతం ఉన్న బీసీలకు ఏ ప్రధాన రాజకీయ పార్టీలు టిక్కెట్ ఇవ్వని పక్షంలో బీసీ సంఘాల నుండి బీసీ అభ్యర్థిని పోటీలో ఉంచి భారీ మెజార్టీతో గెలుపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య, యాదవ్, అన్నారపు యాకయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తాళ్ల సంపత్, చిర్ర రాజుగౌడ్, సందరాజు, సంతోష్, కాసగాని అశోక్, గొట్టె మహేందర్, ఆరేగంటి నాగరాజు, దాడిమహేష్, పంజాల మధు, చిర్ర సుమన్, పంజాల జ్ఞానేశ్వర్, ఏరుకొండ రమేష్, గుర్రం వెంకటేష్, బుర్ర శ్రీనివాస్ తదితరులు తరళి వెళ్లారు.

అదేవిధంగా హిమాయత్‌నగర్ తిమ్మాపూర్, జఫర్‌గడ్, కోణాచలం సాగరం గ్రామాల నుంచి తెరాస నాయకులు, యువజన నాయకులు, ఇన్‌చార్జీలు భారీగా తరలివెళ్లారు

## మానత్వం చాటుకున్న మోర్రాపూర్ సర్పంచ్ దేవేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలం లోని మోర్రా పూర్ గ్రామానికి చెందిన బదావత్ రజిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ దయనీయ పరిస్థితి చూసి చలించిన సర్పంచ్ దేవేందర్ తనవంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం ఇరవై అయిదు కిలోల బియ్యం అందజేసినట్లు తెలిపారు. అలాగే బదనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకటేశ్వరరావు కుటుంబీకులు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేయగా, ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్న సర్పంచ్ దేవేందర్‌కు రజిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.




## రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ

**కొత్త పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడుపకు అందుతాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం 10లక్షల నూతన పెన్షన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో కొత్తగా 12వేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు కాగా నర్సంపేట మున్సి పాటిలి పరిది లోని 24వ వార్డులకు చెందిన మొత్తం 1148 ఆసరా పెన్షన్ల గుర్తింపు కార్డులను, దృవ పత్రాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లబి దారులకు అందజేశారు. ప్రభుత్వంచే విడుదైలన లబ్ధిదారుల చేతు లకు నేరుగా ఆసరా పెన్షన్లను అందించి వారి ఆశీర్వదాన్ని పొందే గొప్ప అవకాశాన్ని ఇచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్‌కి మీ అందరి తరుపున ధన్యావాదాలు తెలిపారు.



మొట్టమొదటి సారి పెన్షన్ అందుకోవడంలో ఉండే సంతోషం అంతా, ఇంతా కాదు. మొదటి సారిగా రూ.2016, 3016 పెన షన్ కార్డులను అందుకు లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆసరా పెన్షన్ల మంజూరుకై వయో పరిమితి విషయంలో కేవలం ఓటరు కార్డును ప్రమాతమే ప్రామాణికంగా తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు క్లస్టర్ బాధ్యలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుషంగా నల్లబెల్లి మండలం

నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున వర్షాలతో నల్లబెల్లి మండలం నిర్మానుషంగా మారింది. మండల కే ంద్రంలో ప్రధాన రహదారిగుండా జన సందోహం లేకపోవడంతో అన్ని రకాల షాపుల సమాదాయాలు బోసిపోయాయి. ప్రధాన రహదారి జన సందోహం లేకపోవడంతో నిర్మానుషంగా మారింది. ఇంటి నుండి బయటికి అడుగు వేస్తామంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బయపడుతున్న జనం ఇంట్లో నుండి బయటికి రావడం లేదు. మరో పక్క మండలంలోని పలు చెరువులు కుంటలు నిండి. పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలలో వర్షాపు నీరు చెరువులు తలపించే విధంగా ఉన్నట్లు మండల ప్రజలు పేర్కొన్నారు. వాతావరణ శాఖ మరో మూడు రోజులు ఇలానే వర్షాలు కొనసాగుతాయని పేర్కొనడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జనగామకు సర్వాయిపాపన్న జిల్లాగా పేరు మార్చాలి



నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల లోపు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఆర్అండ్‌బి అతిథి గృహం ఆవరణంలో ఆదివారం మోకుదెబ్బ డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మోకుదెబ్బ డివిజన్ కమిటీ సమావేశంలో రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఇబ్బందిగా ఉన్న జీవో 164 ను వెంటనే రద్దు చేసి రైతు, నేత భీమా మాదిరిగా గౌడ గీత బీమా పతకం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోల్తి సారయ్యగౌడ్, గొడిశాల సదానందంగౌడ్, మాచర్ల ఐలుమల్లుగ్గడ్, రామగోని సుధాకర్‌గౌడ్, మాచర్ల రమేష్‌గౌడ్, కక్కెర్ల అశోక్‌గౌడ్, బొ వె ్మ ర క ం వ ూ ర గౌ డ్ , టి.ప్రకాష్‌గౌడ్, గొడిశాల చంద్రమౌళిగౌడ్, జులూరి పురుషోత్తంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణమూర్తిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వసతులు కల్పించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



గురుకుల పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ఎబివిఎస్ఎఫ్ టీడబ్ల్యూవీవీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కార్యాలయం (మసబ్ ట్యాంక్) ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ సెక్రటరీ కేశవులు, బొట్ల నరేష్, బట్టు సాంబయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రారంభమై మూడు మాసాలు గడుస్తున్నప్పటికి గురుకుల కళాశాలలో కనీసం వసతులు లేక విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని ప్రతి రోజు అన్ని దిన పత్రికలో రావడం జరుగుతుంది. కనీసం విద్యార్థుల యొక్క యోగక్షేమాలు చూసుకోవలసిన సంబంధిత అధికారులు కనీసం గురుకులాలు పర్యవేక్షించ కపోవడంతో విద్యార్థులకు అందించవలిసిన మెనూ సక్రమంగా అమలు పోవడంతో విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. నేటి వరకు మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు సిద్దర్లు ట్రంక్ పెట్టెలు గాని పంపించేయకపోవడంతో వారు విద్యను ఏవిధంగా కొనసాగిస్తున్నారని అన్నారు. పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, శ్రీకాంత్, కార్తీక్, రాజు, కృష్ణాకర్, రవీందర్, రజిత, నందిని విజయ్‌కుమార్, ప్రకాష్‌కుమార్, రమేష్, ప్రసాద్, కృష్ణ, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో జలాశయాలు నిండుకొని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాకాలం ఆరంభంలోనే కురుసిన భారీ వర్షాలతో చెరువులన్ని నిండుకొని మత్తళ్లు పోశాయి. దీంతో పంటలు పూర్తి స్థాయిలో సాగయ్యాయి. కాగా గత నెలలో వర్షాలు కాస్తా విరామం ఇచ్చాయి. తిరిగి ఏర్పడిన అల్పపీడనం మూలంగా చెరుదు మొదురుగా వర్షం కుండపోతగా కురుస్తుంది. ఆదివారం ఉదయం నుండి వర్షం కురుస్తూనే ఉండిపోయింది. దీంతో మండలంలో ఉన్నటువంటి చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు పోస్తున్నాయి. అలాగే సమీపంలోని వాగులు వంకలన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. ఎటు చూసిన వరద తాకిడి కనిపిస్తుంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా ఇళ్లకే పరిమితం అయ్యారు. స్థానిక ముగ్ధుంపురం ఊర చెరువు మత్తడి ఉధృతంగా ప్రవహించ సాగుతుంది.

**నీట మునుగుతున్న పంటలు...**

కాగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు పేర్కొంటున్నారు. లోతట్లు ప్రాంతాల్లోని వరి పొలాలన్ని వర్షపు నీటిలో మునిగి పోయాయి. అంతేగాక ఆరుతడి పంటలైన పత్తి, మొక్కజొన్న తదితర పంటల్లో నీరు నిలిచిపోయి జాలుపట్టిపోతుంది. వర్షం ఇలానే కొనసాగితే పంటలు పూర్తిగా దెబ్బతినే

## నల్లబెల్లి ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నిక

నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగినట్లు ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు జంగిలి రాజు (మన తెలంగాణ) పేర్కొన్నారు. జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎండి చాంద్‌పాషా ఆంధ్రప్రభ కార్యదర్శిగా, మిట్టగడపల సాంబయ్య(సాక్షి), ఉపాధ్యక్షునిగా చిర్ర రమేష్(జనం సాక్షి), కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషణ్(వార్త)తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తమపై నమ్మకంతో సర్వ సభ్యులు తమ ఎన్నికకు సహకరించినందుకు గాను



నూతన కార్యవర్గం కృతజ ్ఞతలు తెలిపింది. ప్రెస్ట్‌క్లబ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమవంతుగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా పాత్రికేయ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్న ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధికార వ్యామోహంతో ఏ అధికారం లేని వారికి ప్రాము ఖ్యతను ఇస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్నారని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ విమ ర్శించారు. ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ నూతనంగా మంజూరి అయిన ఆసరా పెన్షన్‌ల పంపిణి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రోటోకాల్ పాటించ కుండా ఏ పదవులు లేని టిఆర్ఎస్ నాయకులను స్టేజిపై ముందు వరుస సీట్లలో కూర్చోపెట్టి ప్రజలు ఎన్ను కున్న కౌన్సిలర్లను వెనుక కూర్చో బెట్టి అవమాన పరుస్తు న్నారన్నారు. పోకడలను ప్రజలు, ప్రజా స్వామిక వాదులు గమణి పోవడం సరి కాదన్నారు.

## యువకులకు టీషర్ట్‌ల పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలం లోని పాత ముగ్ధుంపురం గ్రామంలో యువ కలకు ఆదివారం టీషర్టులను పంపిణి చేశారు. గణేష్ నిమజ్జనాన్ని పురస్క రించుకొని ఇదే గ్రామానికి చెందిన జీవితభీమా సంస్థ ఏజెంట్ కొండపర్తి కృష్ణమోహన్ స్వచ్ఛం దంగా ముందుకు వచ్చారు. లీగల్ యూత్ సభ్యులకు ఉచితంగా టీషర్ట్‌లను అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ యువత ఐక్యతను చాటుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇలాంటి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల రాజేందర్, ముత్యాల హర్షవర్ధన్, శివ, కాసిం, మురళి, గోపి, నాగరాజు, కృష్ణ



తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో గణపతి లడ్డు వేలం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శనివారం సాయంత్రం గణపతి లడ్డు వేళం నిర్వహించారు. స్థానిక యువకులు వినాయక ఉత్సవ కమిటీఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు కన్నుల పండుగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు ఉట్టి కొట్టి లడ్డు వేలం నిర్వహించారు. ఇదే గ్రామానిక చెందిన యువకుడు పడిదెం సునిల్ రూ.9వేలతో గణపతి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం గణపతి నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు పులుచేరు రాజేందర్, ఒంటి అశోక్, పెండ్యాల నగేష్, అనిల్, పడిదెం రాకేష్, పడిదెం హరికృష్ణ, పడిదెం సునిల్, తూటి వినయ్, పెండ్యాల త్రినేష్, ముత్యం రాహుల్, ముత్యం పండు, కూనమల్ల సాయిదీప్, పడిదెం విక్రాంత్, బోనగిరి ప్రభాంత్,కొత్త శ్రీకాంత్ అఖిల్‌పాల్గొన్నారు.

# అన్నదమ్ముల ఔన్నత్యానికి ఆదర్శమూర్తులు

**-- స్వప్రయోజనాల ముసుగులో దెబ్బతింటున్న అనుబంధాలు**

**-- అన్నదమ్ముల్లో అమ్మతనం నిండి ఉండాలి**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

మనిషిలో ఏర్పడిన స్వార్థం..మారిన సామాజిక పరిస్థితుల కారణంగా తన కుత్సిత బుద్ధితో లాభార్జనే జీవిత లక్ష్యంగా మారిపోయింది.అందుకు తోడు కలిసి పోలేని తనంతో తోడబుట్టిన అన్నదమ్ముల మధ్య అప్యాయతలు, ప్రేమ, అనుబంధాలు, అనురాగాలు నేడు వట్టి భూటకాలుగా మారాయి.మనిషి వ్యాపార వస్తువై వీధిలో అంగడి సరుకైన ఈ రోజుల్లో అన్నదమ్ముల పలకరింపులు, కలుపుగోలుతనాలు, ఆత్మీయతలకు ప్రస్తుత కాలంలో నో చాన్స్. తమ స్వలాభం, తమ ప్రయోజనం, తమ స్వేచ్ఛ, తమ సుఖం, తమ సంతోషం కోసం అన్నదమ్ములు గిరిగీసుకొని ఆలోచనలు చేస్తూ అనుబంధాలకు అన్నదమ్ములు దూరమవుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

ఒకప్పుడు తల్లిదండ్రుల మాటలను గౌరవించి వారి అనుభవసారాన్ని వడగట్టి వారి ఆశీస్సులు అందుకుని ఫలితాలను అందుకునేవారు. అలాంటిది ఇప్పుడు చిన్న చిన్న వైరుధ్యాలు, పనికిరాని ఆవేశం, ఉద్వేగం, పెద్దల మాటలను పెడ చెవిన పెట్టి ఆస్తులు,అంతస్తుల పంపకాల విషయంలో తల్లి దండ్రులను పోషించే విషయంలో వచ్చిన బేధాభిప్రాయాల వల్ల అన్నదమ్ములు ఒకరికి ఒకరు బద్ధ శత్రువులుగా మారుతున్నారు.అలాంటి సందర్భాల్లో అన్నదమ్ముల మధ్య మమతానురాగాలు,బతికి ఉన్న జీవచ్ఛవాలుగా మారి ఒకరినొకరు వంచించుకుంటున్నారు. చింతలు లేని కుటుంబాల పేరుతో విచ్ఛిన్నమై అన్న..తమ్ముడు అనే ప్రేమతో కూడిన పలకరింపులు, ఆత్మీయ స్పర్శలు, అన్న బాగున్నావా..తమ్ముడు బాగున్నావా అనే మాటలు కనుమరుగవుతున్నాయి.అన్నదమ్ములు ఎవరికి వారుగా అడ్డదారులు తొక్కుతూ కాలంతో పరుగులు తీస్తున్న ఈ కాలంలో అనుబంధాలకు విలువను ఇస్తూ ముందుకుసాగుతున్న ఈ అన్నదమ్ములు మాత్రం సంస్కారవంతంగా శాంత స్వభావాన్ని అలవర్చుకుని, వారి కుటుంబాల్లో వచ్చిన కష్టసుఖాల్లో, సంతోషాల్లో భాగస్వాములై సమాజానికి ఆదర్శమూర్తులుగా నిలిచి అందరి మన్ననలు పొందుతున్నారు.అన్నదమ్ములు ఆప్యాయతతో కలిసి జీవించడంలో ఉన్న పరమార్థం ఏమిటో కల్మషం లేకుండా కలిసిమెలిసి బతుకుతున్న అన్నదమ్ములకు మాత్రమే అర్థమవుతుందని అంటారు..ఒడిదుడుకులు ఎదురైనప్పుడు షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంటుందని, సమిష్టిగా కలిసి కష్ట సుఖాల గురించి, కుటుంబాల్లో ఏర్పడిన సమస్యల పరిష్కారం కోసం నిర్ణయాలు తీసుకున్నప్పుడు కలిగే ఆనందానికి అవధులు ఉండవని అంటున్నారు. కలిసి తీసుకున్న నిర్ణయాల వల్ల ఓర్పుతో, సాధ్యమైనంత నైపుణ్యంతో చేయడం, సంయమనంతో, శ్రద్ధతో, పట్టుదలతో ఉత్సాహాన్ని కనపరుస్తూ సంతృప్తికరమైన మంచి సౌలభ్యాలను పొందుతామని అంటున్నారు. తమ భాదను అన్న దమ్ములతో పంచుకుని సలహాను పొందాలన్న ఆలోచన కూడా చేయలేని పరిస్థితులు నేడు దాపురించాయని ఈ ఆదర్శ అన్నదమ్ములు ఆవేదన చెందుతున్నారు.అన్నదమ్ముల మధ్య బంధం నీతి నిజాయితీతో ఉంటే ఆ అనుబంధం మరింత బలపడుతుందని అంటారు.ఒకరికి కష్టం వస్తే ఒకరం చలించిపోయి ఆ కష్టం తీరేంత వరకు అండగా నిలబడతామని చెపుతున్నారు.

**(01) -- ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలుపంచుకోవడంలో స్ఫూర్తివంతులు వీరు**

**-- పిల్లలమర్రి శివ..రాము**

గ్రామం: పాలంపేట, మండలం: వెంకటాపూర్, జిల్లా: ములుగు

ఇరువురిలో కూడా అనైతికత, అధర్మం, అన్యాయాలు కానరావు. అన్నదమ్ములు అన్యోన్యంగా ఉంటూ, ఇరు కుటుంబాలు కూడా కలిసి మెలిసి ఉండటాన్ని ఆదర్శంగా తీసుకోకతప్పదు.ఒక మంచి పని కోసం సర్వస్వాన్ని అయినా సమర్పించడానికి అన్నదమ్ములు ముందడుగు వేయాలని, అప్పుడే అన్నదమ్ముల అనుబంధం బలోపేతమవుతుందని అంటున్నారు. పరులకు మంచి చేయడమే తమ జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహనీయులు వీరు.మనిషిని మనిషిగా గుర్తించడం..ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండటం వల్ల ఈ ఇద్దరు అన్నదమ్ములు పలువురికి



ఆదర్శం. శివన్న, రామన్న లు వారి మనసు నొచ్చుకున్నా పర్లేదు కాని ఇతరుల మనస్సు నొప్పించని గుణవంతులు.ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు ఈ ఇద్దరు అన్నదమ్ములు భాగస్వాములై అండగా నిలబడటం విశేషం.

**(02) అన్నదమ్ముల అనుబంధం కొలమానం లేనిది**

**-- రాయబారపు రమేష్...మధు**

గ్రామం: గుర్రంపేట, మండలం: భూపాలపల్లి, జిల్లా: జయశంకర్

కుటుంబాలు పెడతోవ పడుతున్నప్పుడు అన్నదమ్ములు సరిచేసుకుని ఆ గ్రామంలో ఆదర్శంగా నిలవాలని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రేమించడం అంటే వారికి ఏ కష్టం రాకుండా చూసుకోవడం కాదు..కష్టం వచ్చినప్పుడు దానిని అధిగమించడం కోసం అన్నదమ్ములు ఎలా కలిసి ఉండాలో నేర్పడం అని అంటారు.ఇంటి కార్యకలాపాల్లో క్లిష్టత పెరిగి ఇబ్బందులు ఎదురైనప్పుడు సమస్యలను గుర్తించి పరిష్కరించుకున్నప్పుడే అను బంధాలు బలో పేతమవుతాయని,



అన్నదమ్ముల మధ్య నీతి, నిజాయితీ అనే ఇందనం సరిగ్గా ఉండాలని తమ అనుభవాన్ని వెలిబు చ్చుతున్నారు.ఆస్తుల విష యంలో స్టేషన్, కోర్టు మెట్లెక్కడం ఎందుకని, ఊపిరి ఆగితే ఆస్తులేమి మనతో రావని గుర్తెరిగినప్పుడు అన్నదమ్ముల మధ్య అనుబంధం పెరిగిపోతుందని సూచిస్తున్నారు.

**(03) మనుసువిప్పి మాట్లాడుకుంటేనే మాకు సంతృప్తి**

**-- గువ్వ భరత్...శరత్**

గ్రామం: నల్లగుంట, మండలం: వెంకటాపూర్, జిల్లా: ములుగు

చదువుకున్న అన్నదమ్ములు నాలుగు అక్షరం ముక్కలు వస్తామని గర్వపడటం, విర్రవీగడం సరైంది కాదు. అక్షరజ్ఞానం లేకున్నా అన్నదమ్ముల మధ్య అభిమానాలు వెల్లివిరిసినప్పుడే అన్నదమ్ములు అన్న అర్థానికి సార్థకమవుతుందని అంటారు.వ్యక్తిగత స్వార్థాల కోసం పూజలు, వ్రతాలు చేసే ఈ రోజుల్లో మేము ఇద్దరం ప్రతిరోజు మాట్లాడుకుంటేనే ఆ రోజు సంతృప్తిగా గడిచినట్లు ఉంటుందని వారు మనసులోని మాట చెపు తున్నారు.సంపాదన విషయంలో పట్టింపులు లేకుండా ముందుకు సాగాలనుకున్నారు.సమాజానికి ప్రతీకగా నిలుస్తున్నారు.



## రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రిని కలిసిన మల్లంపల్లి మండల సాధన సమితి

**మండలం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు హన్మకొండలోని తన కార్యాలయంలో కలిసి మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించడంతో పాటు మండల అంశంపై చర్చించారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లంపల్లి మండలం విషయంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్‌కు బాధ్యతను అప్పగించామని ఎంపీటీసీలను తీసుకొని రావాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్మన్ జగదీష్‌కు చెప్పడం జరిగిందన్నారు.ఇనుగుర్తి నూతన మండలంగా ఏర్పడక ముందు కేవలం 5 ఎంపీటీసీలు మాత్రమే ఉండేవారని వద్దిరాజు రవిచంద్ర పట్టుదలతో ఎంపీటీసీలను కూడగట్టి ముఖ్యమంత్రి దగ్గర కూర్చుని నూతన మండల ఏర్పాటు చేసుకున్నాడని అన్నారు.ప్రభుత్వం ములుగు జిల్లా తెరాస పార్టీ ఇంచార్జీ, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌కు పూర్తి భాద్యతలను అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, కార్యదర్శి కానుగంటి సతీష్, నాయకులు అల్లపు రాజు, చిమ్మని నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

**-- విలేకరుల సమావేశంలో ములుగు సీఐ గుంటి శ్రీధర్**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

మావోయిస్టులది మతిలేని విధ్వంసమని అమాయక ప్రజలను బలిచేస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నారని ములుగు సీఐ గుంటి శ్రీధర్ అన్నారు.ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.జిల్లాలో



మావోయిస్టుల వారి ఉనికిని చాటుకునేందుకు అలజడిని సృష్టిస్తున్నారని అన్నారు.నూతన ప్రజాస్వామ్యం అనే పదాలతో ప్రజలను ఆకట్టుకొని, నేరవేరని లక్ష్యసాధన కోసం నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు.మావోయిస్టులకు సహాకరించే సానుభూతిపరులు మావోయిస్టులతో ఏమి జరుగుతుందో ఆత్మపరిశీలన చేసుకోవాలని తెలిపారు.తమ ఉనికి కోసం రక్షణ కోసం దళాలను ఏర్పరుచుకుని ప్రజలను,ఆదివాసులను, గొత్తికోయలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దళాలలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుందని ఎవరూ మావోయిస్టులకు సహాకరించవద్దని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి ప్రజలకు మంచి చేయాలని సూచించారు.తుపాకీ చేతపట్టుకుని అడవుల్లో ఉంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని పేర్కొన్నారు.మావోలకు సహాకరించే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎస్సైలు బొంకూరి ఓంకార్ యాదవ్, లక్ష్మారెడ్డిలు ఉన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో మేదరి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం నర్సయ్య కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.5వేలు జడీపటీసీ గుడివంశీధర్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లినాగేందర్, ఎంపీటీసీ సిద్దుగౌడ్, ఉపసర్పంచ్ రమ్యకుమార్, గ్రామశాఖ అధ్యక్షులు రాము, బూడిద ఉప్పలయ్య, చింతల రాములు, ఆలంశెట్టి మల్లేశ్, రంపె హరీష్, బూడిద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలకు నిలయంగా శాయంపేట బాలికల పాఠశాల

## కోతుల భయంతో చదవలేకపోతున్నా విద్యార్థినిలు

## పాఠశాలవైపు కన్నెత్తిచూడని ప్రజాప్రతినిధులు, అధికారులు

**శాయంపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** పాలకులు మారినా.. ప్రభుత్వాలు మారినా సర్కారు బడుల తీరులో మార్పు రావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా.. సర్కారు, అధికారులు ఆచరణలో మాత్రం చూపడం లేదు.. స్కూళ్లలో నీటిసౌకర్యం, అదనపు గదులు వంటి మౌళిక వసతులైనా కల్పించడం లేదు. శాయంపేట మండలంలో చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు వంటి కనీస వతులు లేవు. శాయంపేట మండలకేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గుంతల మయంగా మారింది. వర్షపునీరు నిలవడంతో ఉదయం ప్రార్థన చేసుకోవడానికి కూడా స్థలం లేకుండా పోయిందని విద్యార్థులు వాపోయారు. ఎన్నిమార్లు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు విన్నవించుకున్నా ఫలితం లేకుండాపోయింది. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను మించి కోతుల సంఖ్య ఎక్కువ కావడంతో విద్యార్థినిలు పాఠశాల తరగతి గదుల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పాఠాలు వినాల్సి వస్తుందని, పాఠశాలకు అన్నివిధాలుగా సౌకర్యాలు అందిస్తామని చెప్పిన నాయకులు ఈ దరిదాపుల్లో కూడా రావడం లేదనేది గమనార్హం. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని పాఠశాలలో కోతుల బెడద నుంచి పాఠశాల ఆవరణలో గుంతలలో మొరం లేదా డస్ట్‌పోసి లెవల్ చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.





# సాంకేతికలోపంతో నిలిచిపోయిన 108 అంబులెన్స్

## గంటపాటు ఇబ్బంది పడ్డ పేషెంట్

**గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

అత్యవసర వైద్యసాయం కొరకు ఓ పేషెంట్‌ను తీసుకువెళుత్న 108 అంబులెన్ స సాంకేతికలోపం కారణంగా మార్గమధ్యంలో నిలిచిపోయిన సంఘటన ఆదివారం రాత్రి గూడూరులో జరిగింది. దీని వల్ల అందులో తీసుకువెళుతున్న పేషంట్‌తో పాటు అటెండెట్ స గంటపాటు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మరో అంబులెన్స్ వచ్చిన తర్వాత పెషంట్‌ను తిరిగి అందులో ఆసుపత్రికి తరలించారు. వివరాలిలా ఉన్నాయి. బయ్యారం మండలం గంధంపెల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య అనే పేషెంట్‌కు అత్యవసర వైద్యసాయం అవసరం ఉండి మహబూబాబాద్ నుండి 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజిఎంకు తరలిస్తున్నారు.

మార్గమధ్యంలోని గూడూరుకు సమీపంలోకి చేరుకోగానే అంబులెన్స్ ఇంజన్‌లో సాంకేతికలోపం కారణంగా మొరాయించడంతో డ్రైవవర్ అంబులెన్స్‌ను గూడూరు ప్రభుత్వ ఆసుప త్రి ప్రాంగణానికి చేర్చి



నిలిపివేసాడు. పేషెంట్‌ను తరలించేందుకు మరో అంబులెన్స్ ఏర్పాటుకు డ్రైవర్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. స్థానికంగా ఉన్న 108 అంబులెన్స్ అందు బాటులో లేకపోవడంతో నర్సంపేట నుండి వచ్చిన అంబులెన్స్‌లో పేషెంట్‌ను తరలించారు. దీని కారణంగా అవస్థతో ఉన్న పేషెంట్ మార్గమధ్యంలో గంటపాటు ఇబ్బంది పడాల్సి వచ్చింది. అత్యవసర సేవలకు ఉపయోగించే అంబులెన్స్ వాహనాల నిర్వహణ తీరును బహిర్గతం చేస్తున్న ఈ సంఘటన నేపథ్యంలో సంబంధిత అధికారులు అంబులెన్స్‌ల కండీషన్‌పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి నిచ్చే కొత్త కోర్సుల్లో చేరండి : ఎమ్మెల్యే



**నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో నూతనంగా ప్రవేశపెట్టిన బీఎస్సీ ప్రకారం డైరి సైన్స్ బిఎస్‌పి కార్పొరేషన్ వంటి ఉపాధి కలిగించే కోర్సుల్లోనే అడ్మీషన్లు తీసుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా.బత్తిని చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రభుత వ డిగ్రీ కళాశాల నర్సంపేటకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగి ఉన్నా బీఎస్పీ డైరి సైన్స్ క్రాప్ట్ ప్రొడక్షన్ కోర్సులను ఈ విద్య సంవత్సరానికి మంజూరు చేసినట్లు తెలియజేస్తూ ఇంటర్మీడియట్ పాస్ అయిన బిపిసి ఒకేషన్ విద్యార్థిని విద్యార్థులు ఈ కొత్త కోర్సుల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జాయింట్ కలెక్టర్ హరిసింగ్, ప్రముఖ వైద్యుడు కళాశాల సీపీడీఎస్ నెంబర్, ఐఎంఏ రాష్ట్ర ఈసీ మెంబర్ డా.లెక్కల విద్యసాగర్‌రెడ్డి, నర్సంపేట ముని స్పల్ కమీషనర్, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డా.శివనాగ శ్రీనివాస్, డా.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**కేసముద్రం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇటీవల మండలం నుండి నియామకమైన చందా గోపిని ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆదివారం ఏర్పాటు చేసిన సన్మానసభలో పలువురు సంఘనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో గోపికి చోటు దక్కడం హర్షణీయమన్నారు. సంఘ అభివృద్ధి కొరకు మొదటి నుండి కృషి చేస్తున్న గోపికి ఇప్పుడు తగిన గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన సలహాదారు తుంపిల్ల శ్రీనివాస్, ఎంపిటిసిలు ఆగే మంజులవెంకన్న, రజితశ్రీనివాస్, రైతుకోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, గుంజపొడుగు కొమ్మన్న, కమటం స్వామి, బనిశెట్టి విజయవెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి భరోసాయాత్ర 15కు వాయిదా

**గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

ప్రజల గోస-బిజెపి భరోసాయాత్ర పేరుతో ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో ఆదివారం నాటి నుండి ప్రారంభం కావాల్సిన బైక్‌యాత్ర వర్షం కారణంగా వాయిదా పడింది. మండలంలో ఆదివారం నుండి మూడు రోజుల పాటు ఈ భరోసా బైక్‌యాత్ర నిర్వహించనున్నట్లు బిజెపి శ్రేణులు ప్రకటించిన విశయం తెలిసిందే. కాగా ఆదివారం ఉదయం నుండి ఎడతెరిపిలేని వర్షం కురియడంతో యాత్రను వాయిదా వేస్తున్నట్లు సామాజికమాధ్యమాల ద్వారా ఆపార్టీ నాయకులు ప్రచారం చేసారు. వాయిదా పడిన బైక్ యాత్రను తిరిగి ఈనెల 15, 16 తేదీల్లో మండలంలో చేపట్టనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈనెల 17న యాత్ర ఉండదని, ఆ తర్వాత 18, 19 తేదీల్లో కేసముద్రం, 20, 21 తేదీల్లో నెల్లికుదురు, 22, 23 తేదీల్లో మహబూబాబాద్ రూరల్ మండలాల్లో యాత్రను కొనసాగించి 24న మహబూబాబాద్ పట్టణంలో ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం సిఎం సహాయనిధి

## ఎంపీ మాలోత్ కవిత



**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని అభయ హస్తం సిఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మహబూబ్ పాషా, నెల్లికుదురు సర్పంచ్ యాదగిరి రెడ్డి, నర్సింహులపేట సొసైటీ చైర్మన్ సంపెట రాము, గోవర్ధన్ రెడ్డి, గుగులోతు రవినాయక్, వేణు, పొన్నాల యుగంధర్, ఆసిఫ్, సలీం, రాము, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

## ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్



**చిన్నగూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న కుటుంబాలతో పాటు వితంతువులకు, దివ్యాంగులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు ఫించన్లతో పాటు ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అందచేశారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో తన నివాసంలో ప్రభుత్వం మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మాజీ ఎంపీటీసి కిషోర్ బాబు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అయూబ్ పాషా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడోరోజు కూడా కొనసాగిన నిమజ్జన వేడుక

**గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

గణేష్ నిమజ్జన వేడుకలు మండలంలో మూడో రోజు కూడా కొనసాగాయి. గణపతి నవరాత్రుల ముగింపు తర్వాత ఈనెల 9 నుండి మండలంలో నిమజ్జన వేడుకలకు శ్రీకారం చుట్టగా ఆరోజు పూర్తిస్థాయిలో విగ్రహాలు నిమజ్జనం కాలేదు. మిగిలిని విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రక్రియను నిర్వాహకులు ఆదివారం వరకు కూడా కొనసాగించారు. గత నెల 31న వినాయకచవితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రులు ప్రారంభం కాగా మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో 136 చోట్ల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రులు పూర్తయిన తర్వాత చేపట్టిన నిమజ్జన వేడుకలలో తొలిరోజు సగానికి పైగా విగ్రహాలను ఆయా గ్రామాల శివారుల్లోని జలాశయాల్లో నిమజ్జనం చేసారు. మిగిలిన వాటిలో కొన్ని ఈనెల 10న, ఆదివారం రోజున నిమజ్జనం చేసారు. మూడు రోజులు కూడా వర్షంలోనే ఈ వేడుకలు కొనసాగాయి. మొత్తానికి ఆదివారం నాటితో ఈ సంవత్సరం గణేషునికి మండల వాసులు పూర్తిస్థాయిలో వీడ్కోలు పలికారు.



# వర్షంలో సైతం ఎమ్మెల్యే చల్లా పర్యటన

## గ్రామాల్లో అబివృద్ధి పనులకు శంకుస్తాపన ప్రారంభం

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలో గ్రామాల్లో ఎమె ్మల్యే చల్లా దర్మారెడ్డి పర్యటించారు.వర్షంలో సైతం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి నార్గాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 20 లక్షలతో వైకుంఠదామం,30 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ,75 లక్షల అంతర్గత సీసీ రోడ్లు,10 లక్షలతో పల్లె ప్రకృతివనం, 10 లక్షలతో లక్కవారి కాపు కమ్యూనిటి భవనం,6 కోట్ల 18 లక్షలతో చెక్‌డ్యాం,1 కోటి 16 లక్షలతో 33బై11కేవీ సబ్‌స్టేషన్ ప్రారంబించారు. అలాగే పలు సంఘాల భవనాలకు శంకుస్తాపన చేయడం జరిగింది. అలాగే నార్లాపూర్ గ్రామంలో 16 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దావకాణ, 20 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంబించారు.అనంతరం గ్రామ సర్పంచ్‌ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆసరా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గ్రామాల్లో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విదంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలో గర్వించ నాయకుడిలా ప్రజల్లో నిలిచిపోతున్నారని అన్నారు.వృద్దులు వితంతులు వికలాంగులు ఎవరిఆ మీద ఆదీరపడకుండా తమ అర్దికపరమైన అవసరాలను తామే స్వంతంగా తీర్చుకోవడానికి 2016 పెన్షన్ అమలు చేస్తున్నారని దీంతో కుటుంబంలో సంఘంలో వారికి గౌరవ మర్యాలు నిలుస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు వంగ లక్ష్మి, శనిగరపు నీలా ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పీటిసి కొడెపాక సుమలత, వైస్ఎంపిపి చందాకుమారస్వామి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, నడికూడ ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో మహేందర్, తెరాస నాయకులు మండల అద్యక్షుడు దుర్సెట్టి చంద్రమౌళి, కార్యదర్శి గణపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వివిద గ్రామాల సర్పంచ్‌లు. ఎంపిటీసిలు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రత పై జాడ్యం వహించవద్దు

**సంగెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** ఇంటి పరిసరాల, పరిశుభ్రతపై జాడ్యం వహించవద్దని వరంగల్ జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. సంగెం మండలంలోని జాటోత్ తండా గ్రామంలో శనివారం స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ పి. అశోక్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ మధుసూదన్, పాల్గొని తండాలో ప్రతి ఇంటిని సందర్శించి పరిసరాల అపరిశుభ్రతవల్ల కలిగే వ్యాధులపై నివాస కుటుంబాలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్, మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటి పరిసరాలను పరిశుభ్రత చేసుకోవాలని ఇంటి ఆవరణలో ఎలాంటి గుంతలు లేకుండా పూడ్చుకొని నీటిని నిల్వ ఉండకుండా చేసుకోవాలని ఇంటి చుట్టు గడ్డిని తొలగించుకుని ఎల్లపుడూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు సీజనల్ వానయధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు, తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఇంటి ఇంటి సర్వే నిర్వహించి తక్షణ వైద్యసేవలు అందించారు. వైద్య శిభిర కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చత్రునాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డాక్టర్ అశోక్, హెచ్ఈఓ సత్యరాజ్, స్తానిక హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# 12వ డివిజన్ నుంచి బీజేపిలోకి భారీ చేరికలు

## బీజేపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లోని వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు బీజేపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపుమేరకు వారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా టీఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న మాటలు, ఇస్తున్న హామీలు, చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారిక ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలను చైతన్య పరుస్తూ పెదనద ఎత్తున కార్యకర్తల ప్రభంజనాన్ని సృష్టించిన జిల్లాలో బీజేపి పార్టీని మరింత బలోపేతం చేస్తామని, పార్టీని నముమ్మకున్న ప్రతి బీజేపి కార్యకర్తకు అండగా ఉంటానని, ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో వరంగల్ జిల్లా తూర్పు కోటలో కాశాయ జెండా ఎగురవేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఇంచార్జ్ కుసుమ సతీష్, బీజేపి జిల్లా నాయకులు తాబేలు వెంకట్ గౌడ్, సముద్రాల పరమేష్, కందిమల్ల మహేష్, నైనీశ్, మహిళా ఉపాధ్యక్షురాలు కాసు శిల్ప, బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువగర్జనకు తరలిన నాయకులు

**జఫర్‌గడ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్‌లో యువగర్జనకు పద్మావతి ఫంక్షన్ హాల్‌లోజరిగే సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు, నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో వైస్ ఎంపీపీ కనకయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అదేవిధంగా హిమాయత్‌నగర్ తిమ్మాపూర్, జఫర్‌గడ్, కోణాచలం సాగరం గ్రామాల నుంచి తెరాస నాయకులు, యువజన నాయకులు, ఇన్‌చార్జీలు భారీగా తరలివెళ్లారు.






# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన దేవేందర్



**ధర్మసాగర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** మండలంలోని దేవునూర్ గ్రామంలో ఇటీవల మరణించిన పోడిశెట్టి జయమ్మ, చిట్యా ఆగమ్మ కుటుంబాలను ఆదివారం టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుడివెనక దేవేందర్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబాకు చెరో రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లురంపక రాజు, చిర్ర శిరీష పైదాద్రి, బొల్లా భరత్, పోడిశెట్టి రత్నం, చిట్యాల బాలస్వామి, పోడిశెట్టి రజాక్, సురుగురి విజయ్, ఆడెపు సాయి, చిట్యాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడికి ఆర్థికసాయం

**కేసముద్రం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో భాధపడుతున్న కేసముద్రం మండలానికి చెందిన గాజుల రవికళా ్యణ్‌కు అతని చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయం అందజేసారు. కేసముద్రంకు చెందిన గీతాంజలి హైస్కూల్‌లో 2007-08 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు అంతా కలిసి అనారోగ్యంతో ఉన్న తమ మిత్రుడు రవి కళ్యాణ్‌కు రూ.16700లను ఆదివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల కుమారస్వామి, వంగ రాజుయాదవ్ పాల్గొన్నారు.

# జీపుజాతకు ఘనస్వాగతం పలికిన సీపీఎం పార్టీ నాయకులు

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలంలోని కృష్ణాజీ గూడెం గ్రామంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ ఆధ్వర్యంలో జీపుజాత ర్యాలీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజేందర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయద్రం చేయడానికి సహకరించాలన్నారు. అందులో భాగంగా ముగింపు రోజైన 17వ తేదీన జనగామ ప్రెస్టన్‌గ్రౌండ్‌లో ఉదయం 11గంటలకు జరిగే బహిరంగ సభలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి సాదం శ్రీనివాస్, గద్ద కుమార్, సాదం పరమేష్, సాదం చంద్రయ్య, పోలుసంపత్, పోలు శ్రీనివాస్, ఊరడి రవి, ఊరడి మల్లయ్య, నారబోయిన భిక్షపతి, ముడిక బీమయ్య, సాదం గోటాలరాజు, ఉడుత సాంబరాజు, సాదం నరేష్ పాల్గొన్నారు.



## జనగామ వార్త



# 13న ఉపాధ్యాయుల ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*



ఈనెల 13న ఉపాధ్యాయుల ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి మడూరి వెంకటేష్ పిలుపునిచ్చారు. బచ్చన్నపేట మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పధోన్నతలు, 317బాధితులకు న్యాయం, విద్యావలంటీర్లు, పారిశుధ్య కార్మికుల నియామకం తదితర సమస్యల పరిష్కారంపట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 11నుంచి హైదరా బాద్ ధర్నాచౌక్‌నందు నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని, రోజుకు 50మందితో శాంతి యుతంగా చేసే నిరాహారదీక్షలకు కూడా అనుమతించలేని పోలీసుల నిరంకుశ వైఖరిని యుఎస్‌పీసీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. అందుకు నిరసనగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ఈనెల 13న ఛలో అసెంబ్లీ జరపాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు తరలివచ్చి అసెంబ్లీ ముట్టడిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి జి.కనకయ య్య, బేతి శ్రీధర్, గొట్టెకనకయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

*జనగామ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫోటో ముద్రించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపాలని తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్‌ను కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాములు విజ్ఞప్తిచేశారు. కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని 105వ ఆదివారం జ్ఞానమాలను పరశురాములు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంపట్ల అంబేద్కర్‌పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి లేక రాయాలని కోరారు. ఢిల్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి వినతిపత్రం అందచేయడం జరిగిందని, ఇది న్యాయమైన డిమాండ్ అని, తమ మద్దతు ఉందని తెలిపారన్నారు. ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ బి.వినోద్‌కుమార్ తమ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్‌లో మాట్లాడుతారని చెప్పడం మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మండలిలో మాట్లాడుతామని, కాంగ్రెస్ లీడర్ భట్టి విక్రమార్క అసెంబ్లీలో మాట్లాడుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కెఎస్‌పతి జితేందర్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సైదులు, కె.శ్రీకాంత్, ఎ.హరీష్, జి.ప్రవీణ్ పాల్గొన్నారు.




# ఘనంగా స్వచ్ఛగురుకుల ముగింపు వారోత్సలు

### - విద్యార్థినిల సమస్యలు తీరుస్తా
### - ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హామీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఉమెన్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ గురుకుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్



చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ అనిత హాజరయ్యారు. అనంతరం కళాశాలలోని వంటశాల, తరగతిగదులు, పడకగదలును, వాష్ ఏరియాలను వారు పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల సమస్యలను తెలుసుకుని కళాశాలకు వచ్చేదారిని మరమ్మతు చేయిస్తానని, కళాశాలలో విద్యార్థినిల వైద్యంకోసం



వాహనాన్ని పంపిస్తానని, అలాగే దారిలో వీధిదీపాలను ఏర్పాటుచేయిస్తానని, ప్రతీరోజు పెట్రోలింగ్‌కి పోలీసు అధికారులను పంపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రియ, వైస్‌ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్ఎస్‌పార్టీకి యువత అండగా ఉండాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని పద్మావతి కన్వెన్షన్‌హాల్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ టీఆర్ఎస్‌పార్టీ యూత్ ఇన్‌చార్జి మారెపల్లి ప్రసాద్‌బాబు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం యువగర్జన నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పోరేట్ చైర్మన్, టీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి, జనగామ జిల్లా జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తలుచుకుంటె అసాధ్యమనేది లేదని, ప్రభుత్వాలు యువత చేతుల్లోఉంటాయని వారు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలగొడతారని, లేకపోతే నిలబెడతారని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని రానున్న రోజుల్లో తమ పార్టీలో యువతకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఒక కార్యక్రమంలో తాను ఒక మహిళ ప్రజాప్రతినిధి చీరకు నిప్పు అంటుకోకుండా ఆమెప్రాణాలు కాపాడితే దానిని వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఒక అయ్యా, అవ్వకు పుట్టినోడు ఈవిధంగా వక్రీకరించడని దూషించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, హరితహారం ద్వారా అడవుల శాతంపెరిగిందని, ప్రాజెక్టుల ద్వారా రైతుపంటకు సరిపడ సాగునీరు అందుతుందని, తద్వారా ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్‌ను టీఆర్ఎస్‌పార్టీని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నియోజ కవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండలపార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, మహిళ నాయ కురాలు, సోషల్‌మీడియా నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# టీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు చేసిందేమీ లేదు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు చేసిందేమీ లేదని, టీఆర్ఎస్ నాయకులు యువగర్జన పేరుతో మీటింగ్‌లు పెట్టడం చాలా సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ విమర్శించారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఊదం గొడుతూ ఉపన్యాసాలు ఇవ్వడం తప్పా యువతకు ఉద్యోగ కల్పన చేయకుండా మోసం చేశాడని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలలో యువతకు నిరుద్యోగ భృతి కింద 5116, ఇంటికో ఉద్యోగం, స్టేషన్‌ఘన్‌ఫూరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని ఏర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరువాత మీటింగ్ పెట్టాలి కానీ ఏదో ఘనకార్యం చేసినట్లు మీటింగ్‌లు పెట్టడం హాస్యాస్పదమన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య చేసిన అభివృద్ధి శూన్యమని, ఆయన కోలాటాలకు, పుట్టినరోజు, వివాహ వేడుకలు ఇచ్చిన ప్రాముఖ్యత నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైనా సోయి తెచ్చుకుని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపాలని వారు కోరారు. సమావేశంలో మండలఅధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, గోవిందురాజయ్య, వేముల రాము, జోగురాజేష్, జోగు యాదగిరి, జోగు రాంచందర్ పాల్గొన్నారు.



# వాగులో కొట్టుకుపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి





**-ఎన్‌డిఆర్ఎఫ్ నిధుల నుండి చేయూతనివ్వాలి..**
**-జీవాలను మేపేందుకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలి**
**-యాదవ సంఘం నాయకులు చంద్రయ్య, దేవేందర్**

**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వీరాపూర్ శివశంకర్ ప్రాజెక్టు తెగిపోయి కిందనున్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో అడవిలో మేతకు వెళ్లిన 300ల గొర్లు, తిరిగి కాపారులు ఇంటికి కొట్టుకు వస్తున్న క్రమంలో గంగారంకు చెందిన కట్టెకోళ్ల ఎర్రన్నకు చెందిన 100గొర్లు, కట్టెకోళ్ల చేరన్నకు చెందిన 50గొర్లు, లక్ష్మీపూర్‌కు చెందిన రాజరాపు తిరుపతి. పర్వతాలు, సిద్ధి లక్ష్మణ్, రాధారపు మొండయ్య, సింగనవేని శేఖర్, మల్లేష్‌లవి 100గొర్లు, దామెరకుంటకు చెందిన మంద సిద్ధి లింగన్నవి, రాధారపు లింగయ్య, సిద్ధి శంకర్, ఉడుత పోచయ్యవి 50గొర్లు వాగులో కొట్టుకుపోవడంతో మిగతా గొర్లను కాపారులు ప్రాణాలకు తెగించి ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడకున్నారు. కావున ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి గొర్లతోనే జీవనోపాధిగా జీవిస్తూన్న నిరుపేదల కుటుంబాలైన గొర్ల కాపారులు ఎన్‌డిఆర్ఎఫ్ నిధులనుండి యుద్ధ ప్రాతిపదికన గొర్ల కాపారులకు నష్టపరిహారం ఇప్పించాలని, లేని పక్షంలో వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అలాగే గత నెల భారీ వర్షాలతో పలిమెల మండలంలో గోదావరిలో కొట్టుకుపోయిన గొర్లకు, మల్హర్‌రావు మండలంలో కొట్టుకుపోయిన గొర్లకు, రుద్రారం చెరువు తెగి దేవరాంపల్లి గొర్లు కొట్టుకపోవడంతో వారికి నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత యాదవ సంఘం తరపు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రభుత్వం యాదవులకు గొర్లు ఇస్తున్నా, వాటిని మేపడానికి స్థలాలు లేక కాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అడవిలో మేపితే అటవీ అధికారులు గొర్ల కాపారులను కొట్టడం, తిట్టడం, దౌర్జన్యంగా గొర్లను గుంజుకోవడం, జరిమానాలు విధించడం, ఊర్లలో ఖాళీ స్థలాల్లో మేపితే రైతులతో తిట్లు, కొట్టడం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వం ప్రతి గ్రామాల్లో జీవాలు మేపేందుకు స్థలాలు కేటాయించాలని యాదవ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు యాదవ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షుడు గడవేన దేవేందర్, లచ్చన్న, మల్లేష్, స్వామి, బాపు, శ్రీశైలం, చంద్రు తదితరులు ఉన్నారు.






## మరణించిన వారి ఆత్మశాంతించాలని మౌనం పాటించిన వీఆర్ఏలు

**-తొందరపడి ఎవరూ కూడా అఘాయిత్యాలకు పాల్పడవద్దు**
**-విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్**

**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

గత 49రోజులుగా విఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో పేస్కేల్ జీఓ రాదేమోననే బెంగతో మరియు ఆర్థిక ఇబ్బందులతో మనోవేధనకు గురై 29మంది విఆర్ఏలు ప్రాణత్యాగం చేసుకున్నారని, వారి ఆత్మశాంతి కోసం 2నిమిషాల మౌనం పాటించి నిరసన తెలిపుతున్నట్లు విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్ ప్రకటించారు. ఈసందర్భంగా ఆదివారం కాటారం మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏల ధీక్ష శిభిరం వద్ద ఇటీవలె మరణించిన విఆర్ఏల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జితేందర్ మాట్లాడుతూ..శనివారం మిర్యాలగూడ డివిజన్ ఊట్లపల్లి గ్రామ విఆర్ఏ కంచర్ల వెంకటేశ్వర్లు ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని మరణించడం బాధకరమని, 29మంది విఆర్ఏ అమరుల ఊసురు ప్రభుత్వానికి తప్పక తాకుతుందని, కావున విఆర్ఏలు ఎవరూ కూడా తొందరపడి అఘాయిత్యానికి పాల్పడవద్దని అన్నారు. మాట తప్పిన ప్రభుత్వాన్ని మెడలు వంచైనా సరే హక్కులను సాధించుకొని తీరుదామని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బొడ్డు సతీష్, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య, విఆర్ఏల నాయకులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## ముున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**కేసముద్రం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇటీవల మండలం నుండి నియామకమైన చందా గోపిని ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆదివారం ఏర్పాటు చేసిన సన్మానసభలో పలువురు సంఘనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో గోపికి చోటు దక్కడం హర్షణీయమన్నారు. సంఘ అభివృద్ధి కొరకు మొదటి నుండి కృషి చేస్తున్న గోపికి ఇప్పుడు తగిన గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన సలహాదారు తుంపిల్ల శ్రీనివాస్, ఎంపిటిసిలు ఆగే మంజులవెంకన్న, రజితశ్రీనివాస్, రైతుకో ఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, గుంజ పొడుగు కొమ్మన్న, కమటం స్వామి, బనిశెట్టి విజయవెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'దళిత' ద్రోహి సిఎం కేసిఆర్



**-ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి**
**-మూడెకరాల భూమి ఏమైందని మండిపాటు**
**-ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఊడగొట్టారు**

**చిట్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా దళితులు దగా పడుతున్నారని, దళితులపై వివక్ష చూపుతూ సిఎం కేసిఆర్ దళిత ద్రోహిగా మారాడని బిజేపి అనుబంధ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బట్టు రవి ఆరోపణలు గుప్పించారు. ఆదివారం మండలకేంద్రంలో మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రత్న రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి బట్టు రవి హజరై మాట్లాడారు. సిఎం కేసిఆర్ రాష్ట్రంలో కుటుంబ పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ సిద్ధించిన అనంతరం దళితుడిని సిఎం చేస్తానని ప్రకటనలు జారీ చేసి మోసం చేశారని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి దళితుడైన తాటికొండ రాజయ్య పదవిని ఉన్నపలంగా ఊడగొట్టారని పేర్కొన్నారు. దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి హామీ అమలుకు నోచుకోకుండా పోయిందని ధ్వజమెత్తారు. సిఎం కేసిఆర్ దళితులకు చేస్తున్న మోసాలను గ్రహిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో బిజేపి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. దళితబంధు పథకం టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. దళితులంతా ఏకమై త్వరలో పిఎం కేసిఆర్‌కు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు మాచర్ల రఘు, సిరిపెల్లి అనిల్, ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆరయిని శ్రీకాంత్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మహేష్, బిజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, బూత్ అధ్యక్షుడు చింతల రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్‌క్వార్టర్స్ వద్ద అన్నదాన కార్యక్రమం



**కేసముద్రం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కేసముద్రంలోని పోలీస్ నివాసగృహసముదాయం వద్ద ఎస్ఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార య్రక్రమాన్ని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సట్ల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఒకవైపు తీరికలేని పరిస్థితి ఉన్నప్పటికీ పోలీసులు ఇలాంటి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. దీని వల్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగడమే కాకుండా ప్రజలకు గౌరవం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌బాబు, వీరునాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూరునాగారం, ములుగు

# లాభాల వాటాను తక్షణమే అందజేయాలి

### -ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య




**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు లాభాల వాటాను తక్షణమే అందజేయాలని భూపాలపల్లి ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ య్యయ డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020-21 ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరుమాసాలు గడుస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం లాభాల వాటా విషయంలో ప్రకటన చేయక పోవటం పట్ల సింగరేణి కార్మిక కుటుంబాలు ఆందోళన చెందుతున్నా యన్నారు. ప్రతి ఏటా మాదిరిగా లాభాల వాటాను ప్రకటించటంతో పాటు తక్షణమే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటాను 35 శాతం అందజేయాలన్నారు. అదే విధంగా దీపావళీ బోనస్‌ను ప్రతి కార్మికునికి లక్ష చోప్పున అందజేయాలని కోలిండియా యాజమాన్యంను డిమాండ్ చేశారు. దసరా పండుగ అడ్వాన్స్‌ను రూ.40 వేల చొప్పున ప్రతి కార్మికునికి అందజేయాలని కోరారు. పెరగిన ధరలకు అనుగుణంగా దీపావళీ బోనస్, లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌లను పెంచి అందజేయాలని లేని పక్షంలో ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతు ందని వివరించారు. సింగరేణిలో పెరుగుతున్న ప్రవేటీకరణ మూలంగా శాశ్వత కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టి కాంట్రాక్ట్ కార్మి కుల సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు ఉన్న ప్పటికి సింగరేణి యాజమాన్యం అమలు చేయ టం లేదని ఆరోపించారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు సదూపాయాలను కల్పిం చాలని కోరుతూ ఈనెల 9 నుండి సమ్మె చేసు _న్న ప్పటికి కేసిఆర్ పట్టించురకోవటం లేదని ఆరోపిం చారు. కేసిఆర్ ఎన్నికల సమయంలో నూతన బొగ్గు గనులను చేపట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణి పరిశ్రమలో స్థానికులకు 95 శాతం ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి రఘుపతిరెడ్డి, సదయ్య, బ్రాంచీ నాయకులు బి రాములు, బండి శ్రీని వాస్, అయిలాపురం శుక్రాచారి పాల్గోన్నారు.



## చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన నాయకులు

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా కేటికే 8వ గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్మికులు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆగనికి చెందిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చెందిన నాయకులు పరామర్శించారు. చికిత్స పొందుతున్న చింతల రామక్రిష్ణ, బండి రాజశేఖర్, ఎర్రవెల్లి శ్రీనివాస్‌లను ఏఐటియుసి బ్రాంచీ సహాయ కార్యదర్శి ఎం విజేందర్, ఫిట్ కార్యదర్శి శంకర్, టిబీజీకేఎస్ నాయకులు రాంచందర్, జగత్‌రావులు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు భరాసా ఇచ్చారు.

## క్లయిమ్ చేయని వాహనాల వేలం

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**

జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడి క్లయిమ్ చేయని పాత వాహనాలను ఈనెల 13న ఉదయం 11 గంటలకు వేలం వేయటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్‌లో ఈ వేలం జరుగుతుందని, వివరాలకు 9440904699, 9912794066 సంప్రదించాలని సూచించారు. వేలంలో పాల్గోనే వారు ఆధార్‌కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని కోరారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మల్హార్‌రావు, సెప్టెంబర్11, ప్రభాతవార్త**



గత మూడు రోజులుగా కురుసు_న్న వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమ్ముౄరు ఎస్ఐ 2 ప్రశాంత ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. మండలంలోని సరిహద్దులోని మానేరుతో పాటు ఇతర వాగులు, వంకలు పొంగి పోర్లుతున్న క్రమంలో జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన పాడుపడిన ఇండ్లను ఖాళీ చేయాలని, పశువుల కాపర్లు నది ప్రవాహం వైపు వెళ్ల రాదని కల్వర్టులు, రోడ్లపై నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున దాటకుండా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందస్తుగా ఇండ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గం ప్రకటన

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**



భారతీయ జనతా పారీ ట జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌లను జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆదివారం ప్రకటిం చారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆకినపల్లి కోంరయ్య, పోన్నాల కోమురయ్య, కొండ ముచ్చుల నాగరాజు, మందల రఘునాథరెడ్డి, పుట్ట వెంకన్న, ఎర్రబెల్లి సుధాకర్‌రావు, భూతం రాజేందర్, ఎల్కతుర్తి బిక్షపతి, కాంతాల నారా యణరెడ్డి, గాజర్ల మల్లేష్ గౌడ్, ఏలేటి శ్రీనివా సరెడ్డి, రావుల పరుశురాంగౌడ్, నాంపల్లి చంద్ర మోహన్, పోతుగంటి సాయిలు, బిక్కినేని సంపత్‌రావు, మేచినేని గోపాల్‌రావు, తాటి లచ్చయ్య, చెడం బాబు, మెతుకుపల్లి బుచ్చి ఒడ్డి, దామెరపల్లి దేవేందర్‌రావు, జిల్లా సెల్ కన్వీనర్‌లుగా శివరాత్రి వేణు, కృష్ణకుమార్, చీర్ల అశోక్‌రెడ్డి, చిలివేరి లింగన్న, అనుముల రాజమల్లు, సుదాటి వేణురావు, సిద్దల వెంకన్న, కామా వేణుగోపాల్, బొద్దుల శంకర్, వర్ధేల్లి తిరుపతిరావు, ఎం శ్రీనివాస్, నిమ్మల వెంక టేష్, సోమ దామోదర్, రేగల్ల సదానందం, మర్రి సతీష్, యంసాని శ్రీనివాస్, పెరుమాండ్ల తిరుపతి, పులిరత్నాకర్‌రెడ్డి, కన్నం సత్య నారాయణ, సదాశివుడు, కోల్గూరి సంజీవ రావు లను నియమించారు. ఈ కార్యక్రమంలో నాయ ఒకులు దొంగల రాజేందర్, దుర్గం తిరు పతి, బట్టు రవి, నాంపల్లి కుమార్, భధ్రయ్య, రాకేష్ పాల్గోన్నారు.



## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన పాస్టర్స్

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను ఆదివారం పట్టణంలో జిల్లా క్రిస్టియన్ ఫాస్టర్స్ సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి జిల్లాలోని పలు చర్చీలకు కాంపౌండ్ వాల్స్ ఇతర అభివృద్ది పనులకు కేసిఆర్ సహకారంతో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరి మల్యాల రమేష్, దాసరి థామస్ తదితరులు పాల్గోన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ య్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ గతంలో సింగరేణి కాంట్రాక్ట్ కారి ్మకులకు సీఎం కేసిఆర్ పర్మినెంట్ చేయ టంతో పాటు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం కేసిఆర్ నేటి వరకు అమలు చేయలే దన్నారు. కనీసం కార్మిక సంఘాలు జేబీసీ సీఐలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయటం లేదని, తద్వారా కాంట్రాక్ట్ కారి ్మకుల బతుకులు చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. గత ఏడాది జూన్ నెలలో కార్మికుల జీతాల పెంపు జీవో నెంబర్ 22 విడుదల చేసి నేటి వరకు గెజిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు ఎక్స్ గ్రేషియా చెల్లించలేదని, లాభాల వాటాను సైతం వారికి ఈ సారి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయ కులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాబు, లింగయ్య, లక్ష్మినారాయణ, రవి, శ్రీధర్, నరసన్న పాల్గోన్నారు.



## ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిపి

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా బుర్ర రమేష్‌ను నియమించటం పట్ల ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి ఆదివారం మాజీ ఎంపీపీ గులాం అఫ్జల్ కృతజ్ఞతలు తెలిపారు. 18 ఏళ్ల నుండి ప్రజల మద్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న బుర్ర రమేష్‌ను గుర్తించి ఈ పదవిలో నియమించినందుకు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ అద్యక్షుడు ఎండి కరీం, కో ఆప్షన్ మెంబర్ రాజ్‌మహ్మద్, ఎస్కే నదీం పాల్గోన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

**మరిపెడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల వీరవనిత చాకలి ఐలమ్మను



స్ఫూర్తిగా తీసుకొని యువతీయువకులు ముందుకెళ్లాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ్‌ముఖ్ ఇసునూరు రామచంద్రారెడ్డిని, రజాకార్లను ఎదిరించి పోరాడి వారికి ముచ్చెమటలు పట్టించి ప్రపంచ చరిత్రలో నిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవయ్య, సత్యం, మల్లయ్య, వెంకటయ్య, లింగయ్య, వీరమ్మ, గంగమ్మ, కళమ్మ, పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మరిపెడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
మనం నివసించే గృహముతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని డా॥ మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని యల్లంపేట స్టేజి తండ, మేగ్య తండాలో బాలవికాస్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిభిరంలో 200 మందికి ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వర్షం కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి అమర్ సింగ్, బాలవికాస్ స్వచ ్ఛంధ సేవాసంస్థ కోఆర్డినేటర్ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం

**డోర్నకల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
గత నెల 31న భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమైన వినాయక ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో భక్తులు వినాయకున్ని ఊరేగింపుతో గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. వారం రోజుల పాటు ప్రతి రోజు వివిధ రకాల పూజలతో వినాయకున్ని పూజించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఛలో అసెంబ్లీ విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్, ఎస్‌కె. యాకూబ్‌లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయ పదోన్నతులు పాఠశాలలో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులు, పర్యవేక్షణాధికారుల కొరత కారణంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నామని దసరా సెలవులలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని జీవో నెం 317 ద్వారా స్థానికత కోల్పోయిన వారందరికి న్యాయం చేయాలని డిమాండు చేశారు. వారి వెంట టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ. మురళీకృష్ణ, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పనిచేస్తున్న దళితులందరికీ



దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, ప్రవీణ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం

**బయ్యారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రులలో భాగంగా గత నెల 31న ప్రారంభమైన



వినాయకుని ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా జరుప ుకున్నారు. దానిలో భాగంగానే ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి ఆనందోత్సవాల నడుమ సమీపంలో ఉన్న చెరువులలో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండల, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# భక్తి శ్రద్దలతో ఘనంగా దశ్‌లక్ష్మణ్ పర్వ్

**గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని జైనమతస్థులు దశ్‌లక్ష్మణ్ పర్వ్‌ను చివరి రోజైన ఆదివారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జైనమతస్థులు దశ్‌లక్ష్మణ్ పర్వ్ సందర్భంగా గత 10రోజులు ఒక్క పొద్దులు



పాటించి జైనమంధిరంలో నిష్టగా భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని చివరి రోజున మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఆరాద్య దైవమైన మహవీర్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. దీనితో పాటు క్షమాపర్వ్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక రథంపై మహవీర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన శోభయాత్రను జైనమంధిరం నుండి ప్రారంభమైన శోభయాత్రలో జైనులు ప్రత్యేక వేషధారణ ధరించి మహావీర్ భోదించిన సిద్ధాంతాలైన అహింస పరమోధర్మ, ప్రపంచ మంతా శాంతితో ఉండాలని పాటలు పాడుతూ, నినాదాలు చేస్తు ప్రదర్శనలు చేశారు. ఈ భక్తిపరవశమైన ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా జైనపెద్దలు మాట్లాడుతు హింసను విడనాడాలని, ప్రపంచ శాంతి కోసం చేసే ప్రార్ధనలు, పూజలు అభినందనీయమన్నారు. మహవీర్ భోదించిన సిద్దాంతాలను జైనులు తప్పక పాటించాలని, ప్రతి ఒక్కరు అహింస మార్గంలో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జైన మతస్థులు మహవీర్ ప్రసాద్‌జైన్, మహేంద్రకుమార్‌జైన్, కాలా వినోద్‌కుమార్‌జైన్, కాలారమేష్‌జైన్, రావూక విమల్‌కుమార్‌జైన్, మహేందర్‌జైన్, గోదావి నోద్‌జైన్, విజయ్‌జైన్, ప్రవీణ్‌జైన్, సంజీవ్, మహవీర్, విశాల్‌జైన్, ఆనం ద్‌జైన్, నితిన్‌జైన్, నీలేష్‌జైన్, నితిన్, విపుల్, గోపాల్‌జైన్, అధికసంఖ్యలో జైనమహిళలు పాల్గొన్నారు.

# జీపు జాతను జయప్రదం చేయండి

**గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త:**
తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా భారత కమ్యూనిస్టు జిల్లాపార్టి ఆద్వర్యంలో ఈనెల 13, 14, 15తేదీలలో జిల్లా వ్యాప్తంగా జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల జీపుజాతను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న పిలుపుచ్చారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల జీపుజాత కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల11 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను ఆశించిన లక్ష్యాలను ఈనాటి తరానికి తెలియజేయాలని, అంతేకాకుండా ప్రజాసమస్యలపై ప్రజలను చైతన్య పరచడానికి జిల్లాపార్టి ఆద్వర్యంలో వారోత్సవాలను నిర్వహించతలపెట్టిందని తెలిపారు. 13న మద్యాహ్నాం గం.1.30 మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపంవద్ద సభ నిర్వహించబడునని తెలంగాణ పోరాట యోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, పార్టి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆల్‌ఇండియా ఎస్టి విభాగంలో 678ర్యాంకు సాధించిన శ్రావణి

**గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త:**
ప్రభుత్వం విడుదల చేసిన జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ సర్వన్ తండా గ్రామానికి చెందిన మాళోత్ బిక్కు వీరమ్మ దంపతుల కూతురు మాళోత్ శ్రావణి అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్‌ఇండియా ఎస్టివిభాగంలో 678ర్యాంకును సాధించి సత్తాచాటింది. తల్లిదండ్రులు నిరుపేదలు కావడం బాల్యం నుండి చదువు ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగి చదువులో మంచి మార్కులుతో రాణించింది. 1నుండి5 వరకు చిన్నకిష్టాపురం ప్రాథమిక పాఠశాలలో, 6నుండి10 వరకు పెద్దకిష్టాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదివి 10లో 10కి10జీపిఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు సంపాధించింది. కూలీనాలి చేసి పూటగడుపుకొనే నిరుపేద కుటుంబం కావడం ఇంటర్‌ను వరంగల్‌లోని ప్రభుత్వ గురుకుల కళాశాలలో సీటుసంపాధించి కష్టపడి చదివి 1000కి 950మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అంతేపట్టుదలతో ప్రభుత్వం నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్‌ఇండియా ఎస్టివిభాగంలో 678ర్యాంకు సాధించి కన్నతల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరుతీసుకొచ్చింది. శ్రావణి ప్రతిభను హర్షించి సర్పంచ్ గంగావత్ రుక్మిణి హరికిషన్, ఎంపిటిసి ఆలోత్ పరేంగన్, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, ప్రముఖులు అభినందించారు.



## ఉచిత వైద్యశిబిరం ప్రారంభించిన మంత్రి

**పాలకుర్తి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
మిత్ర హాస్పిటల్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యశిబిరంలో వివిధ గ్రామాల నుంచి దాదాపు 600మందికి పైగా ప్రజలు ఉచిత పరీక్షలు చేసుకుని ఉచితంగా మందులను అందుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, హాస్పటల్ వైద్యులు డాక్టర్ మోతెరాజు, మోతె అంబిక, డాక్టర్ పి.సుమంత్, డాక్టర్ సలీం, డాక్టర్ వరుణ్, డాక్టర్ అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న కల్నల్ డాక్టర్ భిక్షపతి

**జనగామ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
దేశంలోనే ప్రముఖమైన ఎన్‌జీవో సంస్థ అయిన అంతర్జాతీయ ఎల్డర్ ్స క్లబ్ ఫౌండేషన్ ఈసీఐఎఫ్ సంస్థ ద్వారా మన ప్రాంత నివాసి డాక్టర్ కల్నల్



మాచర్ల భిక్షపతి జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నట్లు జైన రమేష్ తెలిపారు. స్వాతంత్ర వజ్రోత్సవ ఉత్సవాల సందర్భంగా దేశంలోనే ప్రముఖమైన ఎన్‌జీవో సంస్థ అయిన అంతర్జాతీయ ఎల్డర్ ్స క్లబ్ ఫౌండేషన్‌సంస్థ సన్‌షైన్ ఆస్పత్రి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ సేవారత్న అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యమ్రంలో మన ప్రాంతానికి చెందిన డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతిని వరించడం అభినందనీయమని రమేష్ తెలిపారు. ఈ అవార్డును తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ డాక్టర్ శ్రీమతి రాధారాణి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ చంద్రయ్య, ఇతర విశ్రాంత జడ్జిల చేతుల మీదుగా కల్నల్ భిక్షపతి దంపతులకు అందచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కల్నల్ భిక్షపతి మాట్లాడుతూ ఈ అవార్డు తనకు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, తన సేవలను గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## ముస్లింల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**జనగామ టౌన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి కృషిచేస్తుందని 28వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ సమద్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జనగామ ముస్లిం కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్ సమద్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ముస్లింల అభివృద్ధికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందులో షాదీముబారక్, మైనార్టీ స్కూల్ హాస్టల్, మజీద్ ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముస్లింల అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. సమావేశంలో జమాల్‌షరీఫ్, అబ్దుల్ హఫీస్ సాహెబ్, ఎండి.అన్వర్, ఆసిఫ్, దస్తగిరిసాబ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ నియామకాలకు ఎస్సీ,ఎస్టీ,బీసీలకు మార్కులు తగించాలని మంత్రికి వినతి

**పాలకుర్తి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**



2022 తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐ పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్ ఉల్లంఘనపై ఓసీలకు 80మార్కుల నుంచి 60మార్కులకు తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీలకు కూడా 20శాతం మార్కులు తగ్గించాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఆదివారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావును కలిసి కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమారపు వెంకన్న, చెరుపల్లి యాదగిరిస్వామి, ఎడవల్లి సోమశేఖర్, జలగం నరేష్, మంద యాకమల్లు, ఈదురు సైదులు, దండు రామచంద్రు, నరసింహ, బంధు వెంకన్న పాల్గొన్నారు.

## ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

**జఫర్‌గడ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**




ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైస్ ఎంపీపీ కొడారికనకయ్య, గ్రామ సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య అన్నారు. ఆదివారం ఉప్పుగల్లు గ్రామంలో బాలవికాస మహిళా అభివృద్ధి పథకం ద్వారా మహిళలకు లక్ష్మీనరసింహా హాస్పటల్ డాక్టర్ సంధ్యారాణి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరం ద్వారా చాలా మంది బీద మహిళలకు ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా దోహదపడుతాయని వారు అన్నారు. మహిళలందరు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు శౌరీలు, కృష్ణ రజిత, డాక్టర్ నికిత్ డాక్టర్ తేజ, సారిక, లావణ్య, ఉపసర్పంచ్ నాయి నరేష్‌గౌడ్, వార్డుసభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదుగాలి

**నెల్లికుదురు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**
తనను భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదుగాలని పిఏఐ ఇంటర్నేషనల్ కంపెణి ఎచ్‌అర్ సంపత్‌గౌడ్ అకాంక్షిస్తూ, శాలువాతో నన్మాని ంచినట్లు రాష్ట్ర



ఎంపిటీసి సంఘం ప్రధాన కార్యదర్శి, మండలంలోని నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....తాను హైద్రాబాద్‌లో పిఏఐ ఇంటర్నేషనల్ కంపెణిలో 2014-18సంవత్సరాల్లో అంకితభావంతో పనిచేయడటంతో పాటు కంపెణిలో తనతోటి వారితో తాను చూపిన ఆదరాభిమానాలు నేడు నన్ను గుర్తించి దాదాపు 4సంవత్సరాల తరువాత కంపెణికి ఆహ్వనించి సన్మాని ంచడం పట్ల తాను సంతోషిస్తు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెణికి చెందిన గోడౌన్ ఇంచార్జ్ వెంకట్, సీనియర్ డ్రైవర్లు కృష్ణ, సాగర్, సలీమ్ బాయ్, హైమద్, వెంకటేష్, పాష, హెల్పర్సు వెంకన్న, మచ్చ శ్రీను, మహమ్మద్‌తోపాటు పలువురు పాల్గొన్నట్లు తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

**నర్సింహులపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**
ఈ నెల 13న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార సాధనకోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని జిల్లా టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్దన్‌రెడ్డి ఉపాధ్యా యులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాట్లా డుతూ...తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యా య సమస్యలు పరిష్క రిస్తామని చెప్పి నేటి వరకు కూడ సమస్యను పరిష్కరిం చలేదన్నారు. ఈ క్రమంలో నిర్వహించే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## హిందువులంతా జాగృతం కావాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి వీహెచ్‌పీ మండల అధ్యక్షులు కురోజు సదానందచారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వీహెచ్‌పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి చందర్‌బాబు, జనగామ జిల్లా వీహెచ్‌పీ అధ్యక్షులు మంచాల రవీందర్, కార్యదర్శి బచ్చు బాలనారాయణ, మహానగర్ సహకార్యదర్శి రమేష్, భజరంగ్‌దళ్ జనగామ జిల్లా సంయోజక్ గోనెల రమేష్ పాల్గొని మాట్లాడారు. సెప్టెంబరు 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని ప్రజలందరు జాతీయజెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అమరులను స్మరించుకుని హిందువులు పడినటువంటి బాధలను గుర్తుచేసుకోవాలని, అలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా హిందువులంతా జాగృతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె వేణు, భజరంగ్‌దళ్ జిల్లా సహ సంయోజక్ గుర్రపు అరవింద్, జిల్లా సురక్ష ప్రముఖ్ ఇనుగాల గణేష్‌రెడ్డి, పరిపూర్ణచారి, రాజబ్రహ్మచారి, రాజశేఖర్, ముక్కస్వామి, కూరోజు రమణచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆ గ్రామాల్లో మానేరు పొంగితే మనిషి మరణించినా కష్టమేనా...?

**- వాగొస్తే వరదలోనే శవాన్ని దహనం చేయాలా...**

**- లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ దామాలు అలంకార ప్రాయాలేనా...?**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని ఆవునూరు, తుర్కపల్లె గ్రామాలకు చెందిన వైకుంఠధామాలను ఎగువ మానేరు వాగు పరివాహక ప్రాంతంలో కట్టారు. అదే ఆ గ్రామాల వారికి శాపంగా మారిందా...? ఇరు గ్రామాలకు వైకుంఠధామాలకు స్థలం లేక అక్కడ కట్టాల్సి వచ్చిందా లేదా పూర్వం నుండి ఆ ప్రాంతంలో దహన సంస్కారాలు చేస్తున్నారు కాబట్టి అక్కడే నిర్మించారా...? ఇది అధికారుల అలసత్వమో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమో కానీ ఇప్పుడది ప్రజలకు శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాల్లో ఎవరు మరణించినా కనీసం ఆరడుగుల జాగ కావాలని వానొచ్చినా వరదొచ్చినా దహన సంస్కారాలు చేయడానికి ఇబ్బందులు పడకూడదని ప్రజాధనం లక్షలు వెచ్చించి కట్టించిన వైకుంఠధామాలు మానేరు ఉప్పొంగి వాగు ప్రవహిస్తే వైకుంఠ దామాల దగ్గరకు వెళ్ళడానికి కూడా వీలులేని పరిస్థితిలో నిర్మించారు. ఈ విషయంలో ఇబ్బందిపడుతున్న ఇరు గ్రామాల ప్రజలు, ముందు చూపు లేకుండా భవిష్యత్ ఆలోచన చేయకుండా అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకున్న నిర్ణయం వల్ల వాగు పొంగి పారినప్పుడల్లా ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. గమనించాల్సిన విషయమేమిటంటే వైకుంఠ దామాల పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా మానేరు వాగు వచ్చినా మరణించిన వారి దహణ సంస్కారాలు చేయడానికి ఇబ్బందులు కలుగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే.



## ఒగ్గు కళాకారులను సన్మానించిన మండేపల్లి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

భారత ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో 75 ఏళ్ల స్వతంత్ర ఉత్సవాలను పురస్కరించుకుని ఆజాదికా అమృత్ మహోత్సవాన్ని రంగ్ స్వాధీన పేరుతో జానపద కళారూపాలు ఢిల్లీలో నిర్వహించిన నేపథ్యంలో మండేపల్లి గ్రామ ఒగ్గు, బీర్ల సంక్షేమ సంఘం కళాకారులను గ్రామస్తులు వారి సంఘ భవనంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణప శివజ్యోతి మాట్లాడుతూ మన గ్రామం నుండి ఢిల్లీ వెళ్లి రాంజి గోండు జీవిత కథను చరిత్ర రూపంలో వినిపించి మండేపల్లి గ్రామాన్ని దేశవ్యాప్తంగా నిలపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఒగ్గు కళాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు అధ్యక్షుడు గాజర్ల బుగ్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు దేవయ్య, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గణప మదన్‌రెడ్డి, అమరగొండ ప్రశాంత్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పట్టణ సిఐ వెంకటేష్**

*వేములవాడ, ప్రభాతవార్త :*

గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శిథిలావస్థలో, పాత మట్టిగోడలు ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని ఏ క్షణమైనా కూలే అవకాశమున్నందున వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలకు ఎలక్ట్రిక్ షాక్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తాకరాదన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలో విద్యుత్ స్తంభాలు, మీటర్లు స్టార్టర్లను తాకరాదన్నారు. వాగులు, కాలువలు వరద ప్రవాహంతో ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నించరాదన్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. తీవ్ర వర్ష ప్రభావం ఉన్నందున పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. నీటిలో ఆడేందుకు సరదాగా వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశం ఉన్నందున పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటల వద్దకు చూసేందుకు వెళ్లరాదని, అందులో ఆటలాడరాదన్నారు. వర్షం నీటితో తడిసి ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా అత్యవసరం అయితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్‌లో అధికారులకు సమాచారం అందించాలన్నారు.



## అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**- భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ మున్సిపల్ పరిధిలోని అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేములవాడ మున్సిపల్ పరిధిలో నీట మునిగిన ప్రాంతాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వేములవాడ నియోజకవర్గ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా శాశ్వత పరిష్కారం చూపకుండా వర్షాల మూలంగా ఇబ్బందులు తలెత్తినప్పుడు కంటితుడుపు చర్యగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆరోపించారు. గత సంవత్సరం కూడా ఇదే నెలలో ఈ రకమైన పరిస్థితులు ఎదురైన తర్వాత కూడా ప్రభుత్వం సామాన్య ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో ఆక్రమణలు విచ్చలవిడిగా జరుగుతున్నా వాటిని నిరోధించడంలో మున్సిపల్ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని, శాశ్వత ప్రాతిపదికన కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకోవాలని, నష్టపోయిన వ్యక్తులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు.






## భారీ వర్షాల నేపథ్యంలో విస్తృతంగా పర్యటించిన ఆర్ఐ నమిలికొండ శ్యామ్

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

భారీ వర్షాల నేపథ్యంలో పై అధికారుల సూచనల మేరకు మండలంలో



విస్తృతంగా పర్యటించిన ఆర్ఐ నమిలికొండ శ్యామ్ పలు గ్రామాల్లోని చెరువులు కుంటలను సందర్శించి వరద ఉధృతిలో ప్రమాదపుటంచున నిలబడి చేపలు పడుతున్న ముగ్గురు యువకులను హెచ్చరించారు. మండల ప్రజలు వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు స్వీయ నియంత్రణ పాటించాలని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ఎవరు వెళ్లవద్దని అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్ కార్యాలయంలోని హెల్ప్‌లైన్ నెంబర్ 9398684240కు ఫోన్ చేయాలని సూచించారు.

## భారీ వర్షానికి కూలిన చెట్టు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*




గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని టెక్స్‌టైల్ పార్కు ప్రధాన ద్వారం ముందు చెట్టు కూలిపోయింది. భారీ వర్షాల కారణంగా మండలంలో ఎక్కడైనా వాగులు, చెరువులు నిండిపోయిన పరిసర ప్రాంతాలకు ప్రజలు ఎవరూ కూడ వెళ్ళకూడదని అధికారులు ఆదివారం మండల ప్రజలను హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే స్థానిక మండల అధికారులను సంప్రదించాలని కోరారు.

## రైతులు పంట పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

**- ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి**

*వేములవాడ, ప్రభాతవార్త :*

భారీ వర్షాల నేపథ్యంలో రైతులు పంటల పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి సూచించారు. నిన్నటి రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా వాగులు, కల్వర్టులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయని, రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# ప్రయాణం గుంతల్లో..! ప్రాణాలు గుప్పిట్లో..!!







**కొడకండ్ల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి నుంచి మొండ్రాయి గ్రామాల మధ్య రోడ్డు అధ్వాన్న పరిస్థితుల్లో ఉంది. దానిని పట్టించుకునే నాథుడే లేరు. ఈ గుంతలో వాహనదారులు పడిపోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి.. పాలకుర్తి నుంచి తిరుమలగిరి, జనగామ -సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుసి ్థతి ఏర్పడుతుంది. ఈరోడ్డుగుండా ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లుతూ ఉంటారు తప్ప రోడ్డును మరమ్మ తు చేయించేందుకు మాత్రం చర్యలు శూన్యమని ప్రయాణీకులు వాపోతున్నారు. గుంతలు పడి ప్రమాదకరంగా ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు స్పందించడం లేదని పలువురు వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తక్షణమే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ప్రమాదకరంగా మారిన రహదారిపై గుంతలను పూడ్చి మరమ్మతు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షాలతో ఓసీపీలకు చేరిన నీరు

# నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**భూపాలపల్లి, సెప్టెంబర్11, ప్రభాతవార్త**

గత మూడు రోజులుగా కురుసు ్తన్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని ఓపెన్‌కాస్టు గనులలో నీరు అధికంగా చేరటంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. ఏరియాలోని కేటికే ఓసీపీ 02, 03 గనులలో నీరు చేరటం వలన పని స్థలాల వద్ద బొగ్గు ఉత్పత్తి నిలిచింది. పని స్థలాలకు వెళ్లే మార్గాలు బురదమయంగా మారాయి. దీంతో మట్టి తవ్వకంతో పాటు బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. ఓసీపీలలో సుమారు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

## విద్యతోపాటు సామాజికసేవలో పాల్గొనాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా విద్యార్థులు పాలుపంచుకోవాలని డి గ్రీ కళాశాలల ఓఎస్‌డి భానుప్రకాష్ కోరారు. మండలలోని ఇనుగుర్తి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో ఈనెల 5 నుండి 11 వరకు చేపట్టిన స్వచ్ఛగురుకుల్ కార్యక్రమ ముగింపు సందర్భంగా విద్యాసంస్థ ప్రాంగణంలో ఆదివారం నిర వ్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వారం రోజుల పాటు చేపట్టిన స్వచ్ఛ గురుకుల్‌లో భాగంగా వసతి గృహాలను శుభ్రం చేయడంతో పాటు పలు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ భరత్, వైస్‌ప్రిన్సిపాల్ భాగ్యం, మాధవి, ఉపాధ్యాయులు వెంకయ్య, ధనలక్ష్మి పాల్గొన్నారు.




## వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి. సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

ఈనెల 16,17,18వ తేదీల్లో జరగనున్న తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్స వాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం అధికారులు, నాయకులతో పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16, 17,18తేదీలలో నిర్వహించే తెలంగాన సమైఖ్యత వజ్రోత్స వాల కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని, సీఎం కేసీఆర్ ఆదేశానుసారం తెలంగాణ సమైక్యత వజ్రోత్స వాల కార్యక్రమాలు ఘనంగా జరగాలని, పకడ్బందీగా ప్రణాళికబద్ధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలు అందరూ భాగస్వామ్యం అయ్యేలా రూపొందించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార ్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీసీపీ సీతారాం, ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# క్రషర్ గ్యాంగ్‌స్టర్స్ ఆగడాలకు అడ్డేలేదా...?

- పచ్చని పంట పొలాలపై క్వారీల కారుచిచ్చు
- భారీ పేలుళ్ల శబ్ధాతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు
- బీటలుబారుతున్న ఇండ్లు
- మామూళ్ల మత్తులో రెవిన్యూ మైనింగ్ అధికారులు
- అసైన్డ్ భూములను కాజేస్తున్న ఆక్రమణ దారులపై చర్యలేవి
- గాడ నిద్రలో రెవిన్యూ, మైనింగ్ అధికారులు
- ఆరోపిస్తున్న పరిసర ప్రాంతాల ప్రజలు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మోతాదుకు మించి క్వారీ తవ్వకాలు భారీ పేలుళ్లు చేస్తున్న క్రషర్ గ్యాంగ్ స్టర్స్ ఆగడాలను ఆపే నాధుడే లేడా అనే వాదనలు హన్మకొండ జిల్లాలోని శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల్లో దుమారం లేపుతుంది. ఆయా పరిసర గ్రామాల రైతులు పచ్చని పంట పొలాలపై క్వారీల కారుచిచ ్చ రోజు రోజుకు రగులుతున్నప్పటికి పంటలు దెబ్బతింటున్నప్పటికి ఆయా ప్రాంతాల రైతులు అధికారులకు మొర పెట్టుకుంటున్నా, ఎన్ని సార్లు విన్నవించిన ఆ విన్నపాలు కాగితాలకే పరిమితం అయ్యాయని అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

మొదట వ్యాపారం పేరుతో క్రషర్స్‌ను ఏర్పాటు చేసి దళిత, అసైన్డ్ భూములను ఎంచుకొని రెవిన్యూ అధికారుల అండదండలతో అధికార పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు భూములను ఆక్రమిస్తున్నప్పటికి ఆయా మండలాల రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. కాగా ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గత కొన్ని దశాబ్ధాలుగా భారీ క్వారీలను బడాబాబులు లీజుకు తీసుకొని నడుపుతున్న విషయం విధీతమే మండలంలోని మహ్మద్ గౌస్‌పల్లిలో ఉన్న క్వారీతో పాటు శాయంపేట మండలంలోని శ్రీసాయిదత్తా స్టోన్ క్రషర్స్, వెంకటేశ్వర స్టోన్ క్రషర్స్ అభిరామ్ స్టోన్ క్రషర్స్, బాలాజీ స్టోన్ క్రషర్స్, ఈఎస్ఎస్ స్టోన్ క్రషర్స్, సాయిరాం స్టోన్ క్రషర్ల యజమానులు మోతాదుకు మించి వంద నుండి 200ల ఫీట్ల లోతున గల క్వారీ తవ్వకాలు చేపట్టి బాంబ్ బ్లాస్టింగ్ చేసు ్తండటంతో ఆయా గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య పాలు అవుతున్నా పలు మార్లు ఆయా గ్రామాల ప్రజలు అటు రెవిన్యూ అధికారులకు, ఇటు మైనింగ్ అధికారులకు భారీ పేలుళ్ల శబ్ధాల వలన తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని పేలుళ్ల మూలాన గుండె సంబందిత వ్యాదులు సంక్రమిస్తున్నాయని పిల్లలు, వృద్దులు శబ్ధకాలుష్యం వలన ప్రాణాలు హరీమంటున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాపారం ముసుగులో క్వారీలు పెట్టి పరిసర ప్రాంతాల భూములను ఆక్రమిస్తున్న యజమానులే లీడర్లు, వారే కాంట్రాక్టర్లయి, వారే ప్రజాప్రతినిధులై కోట్లు గడిస్తున్నారని పేదల ఆరోగ్యాలు అధికారులు గాని ఇటు పాలకులు గాని పట్టించుకోవడం లేదని శాయంపేట మండలంలోని పత్తిపాక, మాందారిపేట, ప్రగతి సింగారం, మహ్మద్‌గౌస్‌పల్లి, గట్ల సింగారం, శాయంపేట, తదితర గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులపై మండిపడుతున్నారు.

### అక్రమ భారీ పేలుళ్లను నివారించాలి.... మస్కె మధు ప్రగతి సింగారం..



ఈ అక్రమ క్వారీ భారీ పేలుళ్లపై ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మస్కె మధు మాట్లాడుతూ ముందుగా వ్యాపారం పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా శాయంపేట మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో క్రషర్స్ క్వారీ భారీ పేలుళ్ల ద్వారా తమ ఇండ్లు బీటలు బారుతున్నాయని పరిసర ప్రాంతాల గ్రామాల్లో వృద్దులకు, పిల్లలకు గుండె సంబందిత వ్యాదులు వస్తున్నాయని, పిల్లలు వృద్దులు అనారోగ్య భారిన పడటమే కాకుండా మోతాదుకు మించి లోతుగా క్వారీలు తవ్వుతు భారీ బండలను సైతం బాంబ్ బ్లాస్టింగ్ చేయడం మూలంగా పరిసర గ్రామాల్లో ఇండ్లు భూకంపం వచ్చిన మాదిరిగా ఇండ్లు అదురుతున్నాయని ఇండ్లు బీటలు బారీ ఇండ్ల ఆయుష్షు కూడా తగ్గుతుందంటున్నారు.స్టోన్ క్రషర్స్ డస్ట్‌తో వాతావరణం కలుషితమైన రైతుల దిగుబడి తగ్గుతుందని వీటిపై పలుమార్లు అధికారులకు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని మస్కె మదు అధికారులను డిమాండ్ చేశారు.

### అసైన్డ్ గుట్టభూములను కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : ముక్కెర నితిన్, గ్రామం మాందారిపేట



శాయంపేట మండలంలని పలు ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన క్వారీలు క్రషర్స్ యజమానులు పట్టాదారుల నుంచి కొత్త భూమిని కొనుగోలు చేసి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములపై కన్నేసి దలితులకు చెందిన అసైన్డ్ గుట్ట భూములను కాజేస్తున్నారని ఎన్నిమార్లు గ్రామస్తులు విన్నవించినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మాందారిపేట గ్రామానికి చెందిన ముకె ్కర నితిన్ ఆరోపించారు. అక్రమ మైనింగ్ మాఫియాను తలపించే విధంగా అధికారం ఆర్ధికబలం, అండబలంతో సదరు క్రషర్ యజమానులు రెచ్చిపోతున్నారని రెవిన్యూ మైనింగ్ అధికారులు ఇప్పటికైనా స్పందించాలని మాందారిపేట గ్రామానికి చెందిన ముక్కెర నితిన్ డిమాండ్ చేస్తున్నారు.

### భారీ పేలుళ్ల శబ్ధాలను నివారించాలి ప్రజల ఆరోగ్యాన్ని రైతుల పంటలను కాపాడాలి

### గౌడ కుల పెద్దమనిషి బండి రాములు, మాందారిపేట



నిత్యం భారీ పేలుళ్ల శబ్ధాలతో ప్రజల అనారోగ్యల పాలై వృద్దులు మృత్యువాత పడుతున్నారని పచ్చని పంట పొలాలపై డస్ట్‌పడి రైతుల దిగుబడి రావడం లేదని శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన గౌడకుల పెద్దమనిషి బండి రాములు అన్నారు. క్రషర్ యజమానులే ప్రజాప్రతినిధులు కావడం వారే కాంట్రాక్టర్లు కావడం వలన అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఎన్ని సార్లు విన్నవించిన అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఇప్పటికైనా భారీ పేలుళ్లను నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు.